# బైబిల్ పరిశోధన సంబంధిత

# స్వప్నములు మరియు దర్శనము

## (Biblical Research Concerning Dreams and Visions)

నాకు ఆలోచనకర్తయైన యెహోవాను స్తుతించెదను. రాత్రి గడియలలో

నా అంతరింద్రియము నాకు బోధించుచున్నది. కీర్తనలు (16:7)

**Mark and Patti Virkler**



బైబిల్ పరిశోధన సంబంధిత

# స్వప్నములు మరియు దర్శనములు

( Biblical Research Concerning Dreams And Visions)

By

Mark And Patti Virkler

ఈ గ్రంథము ఈ ఇద్దరి రచయితల యొక్క సంయుక్త పనితనము, ఈ గ్రంథములోని మూలాంశాలు మరియు అభిప్రాయాలు సంయుక్త ధ్యానాలు మరియు ప్రకటనల వలన కలిగినది.ఇందులో వివరించబడిన అనుభవాలు ఇరువురికి సంబంధించినవి. ఇందులో నేను అను సర్వనామం ఇరువురి రచయితల అనుభవాలను ఐక్యంగా తెలుపుటకు ఉపయోగించబడినది.

## అంకితము

**(Dedicated To)**

దర్శనములు కనేవారు,
పరిశుద్ధాత్మ,
ఎవరైతే జీవముగల దేవునితో,

నేరుగా మరియు నిత్యసంబంధము కలిగియుందురు.

మనము ఆయన స్వరమును వినుచు
మరియు మనము విని న దానిని బట్టి
నడుచు కొనుచు అందుకొరకు మనలను
మనము సరిచేసుకొనుట.

నామాటలు వినుడి ;మీలో ప్రవక్త యుండిన యెడల యెహోవానగు నేను దర్శనమి అతడు నన్ను తెలిసికొనునట్లు కలలో అతనితో మాటలాడుదును (సంఖ్యాకాండము 12: 6)

ఎవరైతే దానియేలు మరియు యోసేపు వలె కలల యొక్క సారాంశమును విడమర్చి చెప్పగలరో వారు గౌరవింపబడుదురు.

ఎవరైతే అబ్రహము మరియు సాలొమోను వలె దేవుడు వారికిచ్చి ప్రకటనలను అర్ధము చేసుకొనగలరో వారు గొప్ప వారిగా మరియు జ్ఞానవంతులుగా అగుదురు.

ఎవరైతే అపొస్తులుడైన పౌలు మరియు యెహెజ్కేలు వలె తమ స్వనుభావమును ద్వారా పరిస్థితులను అధికమించగలరో వారు పేరొందిన అపొస్తులలు మరియు ప్రవక్తల వలె అగుదురు.

నాకు ఆలోచనకర్తయైన యెహోవాను స్తుతించెదను.రాత్రి గడియలలో నా అంతరింద్రియము నాకు బోధించుచున్నది. కీర్తనలు (16 :7)

గమనిక : దేవుడు మనలను దర్శనముల ద్వారా మనకు సలహాలు ఇచ్చుచు సహాయం చేయును.

# పరిచయము

## కలలు కనుట అను వరము

దేవుడు నాకు కల క్రైస్తవ రీతిగా వివరించుటకు బోధించుట ఆయన కరుణనను చూపించి నా జీవితములోనికి రెవ.హెర్ మన్ రాఫెల్సె(*Rev. Herman Riffel*)ను పంపెను.నేను పరిశుద్ధ గ్రంధములో ప్రాముఖ్యమైనదిగా ఎంచనివాటిలో ఇదికూడ ఒకటి. ఎందుకంటే కలలు హేతుబద్ధమైన చర్చకు తావునిచ్చును. కావున మన సంప్రాదాయము వాటిని లక్ష్యపెట్టక నిన్నటి దినమున జీర్ణముకాని రొట్టెలవలె మిగిలిపోయిన వాటిగా వాటిని చూచెదరు. నిశ్చయముగా ఈ లేఖనములలో ఇవి ఈ విధముగా పరిగణించబడలేదు, కాని పరిశుద్ధ గ్రంధము మాటిమాటికి ఏ హేతువులేకుండ ,దేవుడే కలల ద్వారా మనతో మాట్లాడుచున్నాడని ప్రకటించుచున్నది(సంఖ్యా 12 : 6, ఆది.కా 2 :17). మరియు మనకు దేవుడే రాత్రిజామున ఆలోచన చెప్పును(కీర్తనలు 10 :7).

అయితే దేవుడు మనకు ప్రతి రాత్రి ఈ విధముగా ఆశ్చర్యకరముగా మరియు ఆద్భుత రీతిలో ఉచితమైన ఆలోచనాజ్ఞానమును ప్రసాధించుట ఎంత చక్కని ఆధిక్యత. దేవుడు మనకనుగ్రహించిన కలలు దర్శనములను తీసికొని దాని వివరణ కొరకు ఆయన యొద్దకు వెళ్లుట ఎంత భాగ్యము. అయితే 10,000 క్రైస్తవులలో కనీసము ఒక్కడును కలలకు అర్ధము చెప్పుటకు తర్ఫీదుపొందలేదు. ఇది ఆశ్చర్యకరము సందేహములేదు.

నేను కలల ద్వారా దేవుని స్వరమును వినుట నాకు రెవ.హెర్ మన్ రిఫెల్స్ (*Rev. Herman Riffel*) నాకు నేర్పించెను. నేను నాకు వచ్చు కలలను అర్ధము చేసుకొనుటకు మరియు ఇతరులకు సలహచెప్పుటకు,దేవుడు కలలకు అర్ధముచెప్పు పద్ధతిని మరియు ఆయన వాటిద్వారా పనిచేయు పద్ధతిని నేను కనుగొనునిమిత్తము నేను లేఖనములను వెదకుటకు ఆయన నాకు సహయము చేసెను. ఎంత ఉత్తమమైన వరమిది.

ఒన్ టేరియో(*Ontario*)లోని టొరాన్ టో (*Toronto*) దగ్గర మొట్ట మొదటిసారిగా నేను రెవ.హెర్ మన్ రిఫెల్స్(*Rev. Herman Riffel*) ను కలుసుకున్నాను.నేను వారితో దేవునితో సహవాసము(*Communion with god*)పై ఒక సమావేశమును ఏర్పాటు చేయుచున్నాను. మరియు అదే సమయములో "క్రైస్తవ రీతిలో కలల వివరణ చెప్పుట" అను సమావేశమును ఏర్పాటుచేసెను. నా సమావేశము త్వరగా సమాప్తమైనందున,నేను వెళ్లి చివరి అంశములోనికి వచ్చిన తమ సమావేశములో చేరి నన్ను అతనికి పరిచయముచేసుకొంటిని. ఆ సమావేశము తరువాత నుండి మేము మంచి స్నేహితులమైతిమి. తరువాత ఒకసారి క్రైస్తవ రీతితో కలల వివరము చెప్పుట పై సూత్రములను పండ్రెండు గంటల కాల పరిమితిగల బోధనను విడియోలో రికార్డుచేయుటకు మా సంఘములో ఉన్న బైబిల్ పాఠశాలకు

పిలిపించితిమి. ఈ విడియోలో ఆయన విధ్యార్థుల మౌళిక పరీక్ష తీసుకొని వారి కలలకు అర్థము చెప్పెను. ఆహా: మన మధ్య ఒక దానియేలు ఉన్నాడు, మనము ఒక సంఘముగా మన జీవితాంతము ఈ జ్ఞానములో కొనసాగుటకు ఈ గొప్ప వ్యక్తి విడియో మరియు ఆడియో రూపములో మన యొద్ద ఉన్నాయి. క్రీస్తు శరీరమునకు ఎంత చక్కని ఆశీర్వాదమిది.

ఇప్పుడు నేను నా పుస్తకమును నా పడక ప్రక్కను ఉంచుకొని నాకు మెలకువ వచ్చినపుడు నా కలలను వ్రాయచూ, తరువాత ఈ కలలకు అర్థము చెప్పవలసినదిగా దేవుడిని కోరవచ్చును. నేను దేవుని స్వరమును వినుట నేర్చుకున్నప్పుడు కనుగొన్న నాలుగు సూత్రములను ఉపయోగించి, ఆయన స్వరము వినుటకు మాటలాడక నెమ్మదిగా ఉండెదను. నేను కదలక, నా కలకు చిత్రరూపనిచ్చి ఆకస్మిక ప్రవాహమునకు సిద్ధముగా ఉండి, ఒక వార్తను గురుతుల వలె చూపించిన కల యొక్క మర్మమును తెలుపుమని దేవుని వేడెదను. కలను చూచుటకు మనకు వివేచను కలుగజేయు సూత్రములను హెర్ మన్ బోధించిన అధ్భుతమైన కొన్ని బైబిల్ సూత్రములు క్రింద వివరించబడినవి.

## క్రైస్తవరీతిగా కలలకు అర్థము చెప్పుటకు సూత్రములు :
## కల మరియు దర్శనము యొక్క అర్థము :

1. కల : నిద్రించుచున్న వ్యక్తి మనస్సు ద్వారా సాగుచున్న కొన్ని చిత్రముల, లేక ఇతర రూపముల యొక్క వరుస క్రమము

2. దర్శనము : "మనసుకు కనిపించు ఒక చిత్రము"

3. "కలలో రాత్రి కలుగు స్వప్నములో(దర్శనములో)..." (యోబు 33 : 15)

ఈ వచనములో కలలు మరియు దర్శనముల మధ్య హెబ్రీయులు గమనించిన దగ్గర సంబంధమును గమనించెదము. ఈ రెండు పదములను పరస్పరం ఒకదానికి ఒకటి మనము ఉపయోగించబడినవి.

కలలు మరియు దర్శనములు రెండింటిలోను మనము మనస్సుతో గురుతులను లేక చిత్రములను ఒక తెరపై చూచెదము. కల అనగా మనము నిద్రించినపుడు వచ్చు చిత్రరూపములు మరి ఈ ప్రకారమే దర్శనము అనగా మెలకువగా ఉన్నపుడు వచ్చు చిత్రరూపముల క్రమము.

4. పగటి కలలు కనుట అంటే మనుష్యుడు దర్శన కార్యక్రమమును ఉపయోగించుట. ప్రసంగి 5 :7 లో చెప్పబడినట్లు ఇది ప్రోత్సహించదగినది కాదు. మన హృదయ నేత్రములను దేవునికి అర్పించి వాటిని దేవుడు తన దివ్యమైన కలలతోను, దర్శనము లతోను మరియు దైవికమైన ఉహలతోను నింపమని కోరుట ఉత్తమము.

## కలలను గూర్చి కొన్ని శాస్త్రసంబంధమైన గమనికలు :

ప్రతి ఒక్కరు తాము నిద్రించు ఒక సమయములో, అల్ఫాదశ అంటే కునుపాటు సమయములో సుమారు ఒకటి లేక రెండు గంటలసేపు కలలు కనెదరు అని నిద్రపై పరిశోధనలు తరువాత నిర్ధారించిరి. ప్రతి తోంబై నిమిషముల నిద్ర అను చక్రము అల్ఫాతో మొదలై, కొంతసేపు తరువాత "తీటా" అనబడు దానిలోకిజారి చివరికి "డెల్టా" అను గాఢ నిద్రలోనికి చేరును.

ఆ విధముగా 90 నిమిషముల చక్రము పూర్తి అయిన తరువాత ప్రతి రాత్రి ఆ వ్యక్తి కొద్ది కాలము కొనసాగిన 5 నిమిషముల పాటు కల కనిన అల్ఫా పరిధిలోకి చేరుతాడు. తాను ఈ చక్రములో అల్ఫాదశ మళ్లి చేరినపుడు కల 10 నిమిషములు కొనసాగును. మూడవ సారి అల్ఫాదశలో 15 నిమిషాలు ఈ కల కొనసాగును. ఒకడు 8 గంటల సేపు నిద్రించినట్లయితే చివరి గంట అంతా అల్ఫాదశ కొనసాగును. ఆ విధముగా ఆ వ్యక్తి 8 గంటలు నిద్రించినట్లయితే ప్రతి రాత్రి తాను సుమారు ఒకటి లేక రెండు గంటలసేపు కలలు కనును.

అల్ఫాదశలోని నిద్రను "రాపిడ్ ఐ మూవ్ మెంట్ "(*Rapid Eye Movement*) అని పిలిచెదరు ( *REM* ). రాపిడ్ ఐ మూవ్ మెంట్ అంటే కలలు కనుచున్న వారి కలలు అతి త్వరగా కదలుట ప్రారంభమగును. తాను వాస్తవానికి, కలలో కొన్ని ఘట్టములను చూచుచున్నాడు గనుక తన రెప్పలు అలా కదలుట మనము గమనించెదము. అల్ఫాదశలో ఈ రాపిడ్ ఐ మూవ్ మెంట్ ను చూచుట ద్వారా శాస్త్రజ్ఞులు ఒక వ్యక్తి కలలు కంటున్నాడని గ్రహించి సుమారు ప్రతి రాత్రి ఒక వ్యక్తి కలలు కనుటకు ఎంతసేపు గడుపునో తెలుసుకొంటాడు.

వారు దీని ద్వారా కనుగొన్నదేమనగా ఈ *REM* సమయము ప్రారంభమయిన ప్రతి సారి ఒక వ్యక్తిని నిద్రలేపినట్లయితే ఈ కలలు ఆటంకపరచబడి మూడు రాత్రుల తరువాత ఆ వ్యక్తి నరాల బలహీనత యొక్క సూచనలు చూపును. స్పష్టముగా చెప్పవలెనంటే అంతరంగమందు విడుదల చేయబడు ఉద్రేకములే కలలు మన మానసిక మరియు ఉద్రేకముల యొక్క సమతుల్యమే కలలు అని చెప్పవచ్చును.

## మన కలలను చెప్పుచున్నట్లు వినాలి అనుటకు ఏడు కారణములు :

1. దేవుడు పాత నిబంధనలో, ఆయన కలలు మరియు దర్శనముల ద్వారా మాటలాడునని చెప్పుచున్నాడు.( సంఖ్యా కాండము 12 : 6 ) ను గమనించుము.

2. దేవుడు కలలు మరియు దర్శనముల ద్వారా మాటలాడియున్నాడని పాతనిబంధనలో చెప్పుచున్నాడు. ( సమూయేలు 12 : 10) ను గమనించుము

3. దేవుడు కలలు మరియు దర్శనముల ద్వారా సంభాషించునని క్రొత్త నిబంధనలో ప్రకటించెను.( అపొ.కా 21 : 7 ) ను గమనించుము.

4. మనకు రాత్రి జాములో ఆయన ఆలోచనను గ్రహించునని దేవుడు ప్రకటించుచున్నాడు. (కీర్తనలు 16: 7 ) ను గమనించుము.

5. మన కలలు మనలను భయభ్రాంతులను చేయునట్లుగా ఉండక, మనము నశించకుండా ఉండుటకు మనలను మార్చునట్టివిగా ఉన్నవి.(యోబు 33 :14-18) ను గమనించుము.

6. దేవుడు కలలో ప్రాముఖ్యమైన క్రియలను చేయును. ఉదాహరణకు ఆయన కలలో అబ్రాహాముతో నిబంధనను ఏర్పాటుచేసుకొనెను.(ఆది.కా15 :12,13,18 ) ను గమనించుము.

7. దేవుడు కలల ద్వారా ఆత్మీయ వరములను అనుగ్రహించును.

( రాజులు 3 : 5,9,12,15 ) ను గమనించుము.

## మన కలల యొక్క ప్రాముఖ్యతను గుర్తించుట :

దేవుడు మనుష్యులతో సంభాషించుటకు కలలను ఎన్నుకొనెను. ఆయన కలల ద్వారా మనకు ఆలోచన చెప్పి మనలను నడిపించును.ఆయన కలల ద్వారా మనతో నిబంధనను ఏర్పాటుచేసుకొనును.మన కలలో ఆయన మనకు వరములను ప్రసాదించును.ఆయన ఆది కాండము మొదలు ప్రకటన వరకు కలలను ఉపయోగించెను మరియు దినముల అంతము వరకు వాటిని ఉపయోగించునని చెప్పెను.మీరు పరిశుద్ధ గ్రంధములోని కలలు మరియు దర్శనములను ఏకముచేసి చూచినట్లయితే అవి పరిశుద్ధ గ్రంధమంతటిలో సుమారు మూడవ వంతు ఉన్నవి అంటే నూతన నిబంధన అంత దేవుడు మనతో సంభాహించుటకు కలలను మూలముగా ఎన్నుకొనెను. కావున వాటికి అత్యంత ప్రాముఖ్యత ఇయ్యవలెను.

## మీ కలలను గుర్తుతెచ్చుకొనుటకు మీరు చేయగల ఐదు పనులు :

1. "కలలు ఒక ముఖ్యమైన వార్తను కలిగియున్నవని నేను విశ్వసించుచున్నాను" అని నీతో నీవు చెప్పుకొనుము.

   మీకు చెప్పబోవుదానిని మీరు స్పష్టముగా వినుటకు మీ హృదయమునకు అను గ్రహించ బడిన సూచన ఇది. మీరు దీనికి అనుమతిచ్చి మరియు ప్రతి కల చివరిలో మిమ్ముగు మెల్కోల్పుటకు మీరు అంగీకరించుచున్నారు. మీ హృదయము కూడ ఇలాగే చేయును. మీరు గమనించవలసిన విషయమేమనగా కల పూర్తి అయిన 5 నిమిషాల వరకు మీరు మేల్కోన్నట్లయితే మీరు ఆ కలను గుర్తుకు తెచ్చుకోలేరు ఒక వేళ మీరు మీ హృదయ ములతో , అనగా జీర్ణముకాని ఆహారము వంటిదని చెప్పిన యెడల, మీ హృదయము మిమ్ముగు కలను గుర్తుకు తెచ్చుకొనుటకు నిద్రలేపకుండ పరుండనిచ్చును.

2. మీరు నిద్రలోనికి జారుకొను సమయములో కలల ద్వారా దేవుడు మీతో మాట్లాడవలసిందిగా వేడుకొనుము.
   ఆయన చిత్తానుసారముగా ప్రార్ధించినపుడు దేవుడు మీ ప్రార్ధనలకు జవాబు అను గ్రహించును.

3. మీ పుస్తకము మీ మంచము ప్రక్కన ఉంచుకొని మీరు నిద్రలేచిన వెంటనే మీ కలను జాగ్రత్తగా వ్రాయుము.

   ఉదయమున లేచె సమయానికి మీరు మీ కలలో అధిక భాగమును మరచిపోయెదరు కావున మీకు మెలకువ వచ్చినపుడే జాగ్రత్తగా అన్ని విషయాలు వ్రాయుము.

4. మీరు ఖశ్చితముగా 8 గంటలసేపు నిద్రించుడి, ఎందుకంటే అందులో ఆఖరి గంట అంతా కలలు కనే సమయము.

5. అలారం సహాయంతో కాక సహజ సిద్ధముగా నిద్ర మెల్కొనుము, ఎందుకంటే అలారం శబ్ధం మీ కలలను పాడుచేయును. అంటే మీ కలలను తునకలుగా చేసి అందులో కొంతభాగము మాత్రమే మీరు గుర్తుపెట్టుకొనునట్లు చేయును.
మీరు పైన చెప్పబడిన విధముగా చేసిన యెడల ప్రతి వారము మీ కలలను గుర్తుకు తెచ్చుకొందురు.

## కలల అర్థము చెప్పుటకు పునాదుల వంటి ఏడు సూత్రములు :

1. ఎక్కువ శాతం కలలు భావోద్రేకమైన చిహ్నములను ఇచ్చునవిగా ఉండును. (పరిశుద్ధగ్రంధములోని కలలతోసహా) కావున చక్కగా చిత్రించిన ఒక చిత్రమును చూచినట్లుగా కలను కూడా చూడవలెను.

   "దీనిని భావయుక్తముగా చూడుము" అన్ని చెప్పుచున్న ఒక స్విచ్ ను మీ మెదడులో వేయుము.

   చిహ్నముల ద్వారా సంభాహించుటలో ప్రావీణ్యమును మీరు " పిక్షేనెరి "(*Pictionary*)
   లేక "బైబిల్ పంక్ష్ నరీ"(*Bible Pictionary*) అను ఆట ఆడుట ద్వారా సంపాదించు కొన
   వచ్చును.

2. ఈ చిహ్నము కలను కనుచున్న వ్యక్తి యొక్క జీవితము నుండి వచ్చును. కావున ఈలాగున అడుగుడి, ఈ చిహ్నము నాకు ఏమి చెప్పగోరుచున్నది? లేక ఇతరుల కలలపై మీరు పనిచేయుచున్నట్లయితే ఈ చిహ్నము ఈ వ్యక్తికి ఏమి చెప్పగోరుచున్నది? అని అడుగుము.

   ఉదహారణకు, గొర్రెలకాపరియైన యోసేపు, సూర్య, చంద్ర తారలు ఆయనకు మ్రెక్కుచున్నట్లు ఒక కల కనెను( ఆది 37 : 1-11 ). పొలములో నివసించుచున్న ఒక గొర్రెలకాపరియైన పిల్లవాడిని ఈ చిత్రములు చుట్టుకొనెను. రాజగునెబుకద్నెజరు కలలో ఒక బంగారు ప్రతిమను చూచెను( దానియేలు 2 : 31 ).

3. మీ హృదయములో మీరు చేయుచున్న ఆలోచనలకు అనుగుణముగా కలలు మీతో మాట్లాడును. కావున నాకు ఈ కల వచ్చిన ముందురోజు నేను ఏ పనిని గూర్చి చింతపడుచున్నాను? అని మిమ్ముని మీరు ప్రశ్నించుకొనుము.

   ఉదహారణకు పౌలు తను చేయవలసిన తదుపరి ప్రయాణము కొరకు ఆలోచిం

చుచుండగా, మాసిదోనియాకు చెందిన ఒక వ్యక్తి తనను ఇటు రమ్మని సైగ చేయుచున్నట్లు ఆయన కల కనెను (అపో.కా 16 : 6-11). నెబుకద్నెజరు తన రాజ్యము చిరకాలముండునని తలంచుచుండగా( దానియేలు 4 : 28-33 ) ఒక చెట్టు వేర్లతో కూడ నరికివేయబడుటను తన కలలో చూచెను ( దానియేలు 4 : 9-27 ). తాను పరుండబోవు సమయములో ఒక వ్యక్తి ఆలోచనలను నీవు ఎరిగియున్నట్లయితే, ఆ కల యొక్క భావమును మీరు గ్రహించగలుగుట బహు సులభము.

4. కల యొక్క అర్థము కేవలము ఆ కలను కన్నవాని యొద్దనుండి రాబట్టవలెను. మీరు ఆ కలను గూర్చి ఏ జ్ఞానమును లేదని తెలుసుకొనము కాని పరిశుద్ధాత్మ సహాయముతో మరియు ప్రశ్నలను చక్కగా సమయోచితముగా ఉపయోగించగల శక్తితో ఆ కల యొక్క అర్థమును కలను కన్నవాని యొక్క హృదయమునుండి మీరు రాబట్టగలరు. (దానియేలు 1 :17) ,( సామెతలు 20 : 5 ) లన గమనించుము.

5. కల యొక్క సరియైన అర్థమును పొందినప్పుడు కలను కన్నవాని హృదయము గంతులు వేయుచు సాక్ష్యము చెప్పుచూ , ఆహా ! అవును, కావున కలను కన్నవాని హృదయము సాక్ష్యమియ్యని అర్థమును ఎన్నడును అంగీరించవద్దు.

6. కలలు బయల్పరచబడును కాని ఖండించదు. వాటిగురి మీ జీవితమును నాశనము చేయుట కాదు కాని కాపాడుటయే (యోబు 33 : 13-18 ).

7. మీరు కేవలము కలలను ఆధారము చేసుకొని మీ జీవితములో ఏ గొప్ప నిర్ణయము తీసుకోవద్దు.( మీరు హృదయములో శాంతి, ఇతరుల ఆలోచన,లేఖనముల ఆధారము, దేవుని మెల్లని స్వరము, ప్రవచనము, అభిషేకించబడిన వాదన ఇవి దేవుడు ఇతర మార్గములో)

## బాహ్యమైన మరియు ఆత్మాశ్రయమైన కలలను వివేచించుట :

మీకు వచ్చు కలలలో కనీసము 95% మీ స్వంత విషయములను గూర్చి, మీరు ఇప్పుడున్న పరిస్థితులను గూర్చి, మీ సంబంధమును గూర్చి ఉండును. మీ కలలు మీ హృదయమునుండి వచ్చును మరియు అవి మీ హృదయమునకు ప్రాముఖ్యమైన వాటిని బయలుపరచును. మీ ఆత్మ సాధనముగా, మీ హృదయవేదనను, మీ ఉద్రేకములను మరియు పవిత్రతను గూర్చిన విషయములను సంగతులను తరచూ,చిహ్నముల ఆధారముగా బయల్పరచును. శారీరక మరియు ఆరోగ్యమునకు సంబంధించిన విషయములుకూడా మీ ఆత్మకు ప్రాముఖ్యమైనవి, కావున అట్టి విషయములు కూడ చిహ్నరూపములో బయల్పర చబడును. ఇతరులతో మీకు కలిగిన సంబంధములు కూడా మీ హృదయమునకు ముఖ్యమైనవి. కావున ఆ విషయములను గూర్చిన చిహ్నములు కూడ మీకనుగ్రహించబడును.మీ పరిచర్య లేక మీ చుట్టు ప్రక్కల జరుగుచున్న సంగతులు కూడా మీ హృదయమునకు ముఖ్యమైనందున

వాటిని గూర్చిన చిత్రములు కూడా మీకు కలల ద్వారా అనుగ్రహించబడును.

మీకు కలుగు కలలలో అధిక శాతము మిమ్మును గూర్చినవైనందున మీకు ఒక కల వచ్చినపుడు ఆ స్థానములో ఆ పరిస్థితికి తగినట్లుగా మిమ్మును ఉంచి ఆలోచించి అప్పుడు ఆ కల యొక్క అర్థమును మీ జీవితమునకు తీసుకొనుడి.

మెట్టమొదట నీకు కల ద్వారా కలిగిన అనుభూతిని ఏకాంతముగా పరిశోధించుము. మీకు మెలకువ వచ్చినపుడు మెట్టమొదట మీరు ఏ అనుభవమును పొందియున్నారు? నీ హృదయము భయముతో నిండుకొనెనా? క్రోధము తిరస్కారము వ్యసనము లేక భయముతో నీవు నింపబడితివా?ప్రేమ, సంతోషము, ఉత్సాహము లేక సమృద్ధిని నీవు అనుభవించితివా? నిరుత్సాహము, అసహనము నిన్ను కమ్ముకొనెనా? ఈ కల ద్వారా మీరు పొందిన ఉద్రేకములు ఎటువంటివి? మీ జీవితము ఏ ఘట్టములో ఈ ఉద్రేకము మీరు అనుభవించుచున్నారని అనిపించుచున్నది? ఆ సమయములోనే మీకు ఇది నిర్ధారించబడినట్లయితే దీని మర్మమును బయలుపరచవలసిందిగా దేవుని వేడుకొనుము.

తరువాత మీకు కలిగిన కల యొక్క క్రియను గమనించుము. ఈ క్రియను చిహ్నముల రూపములో చూపించమని పరిశుద్ధాత్మను వేడుకొనుము. ఉదాహరణకు మీ కారు వెనుకకి ప్రయాణము చేయుచున్నదనే మీ కలలో ఒక చిహ్నము చూపించబడినట్లయితే' నా జీవితములో నేను ఏ విషయములో వెనుదిరుగుచున్నానని నేను తెలుసుకోవాలి'అని అడుగుము. మీ కలలో మీ కారును వేరొక వ్యక్తి నడుపుచున్నట్లయితే నా జీవితములో ఈ వ్యక్తి నన్ను ఏ విధముగా ఆటంకపరచుచున్నాడు?అని అడుగుము. నీవు పడిపోవుచున్నట్లయితే' నా జీవితములో నేను ఎక్కడ తొట్రిల్లుచున్నాను లేక నా జీవితములో నేను ఏ పరిస్థితిలో పట్టును కోల్పోవుచున్నాను?అని అడుగుము.ఒక వేళ నీవు ఎగురుచూన్నట్లైయితే (పరిస్థితుల విషయములలో) ఇలాగు అడుగుము. నా జీవితములో ఏ సందర్భములో నేను ఎగురుచున్న అనుభూతిని పొందుచున్నారు. అంటే నా సమస్యలకు లేక నా సామర్ధ్యములకు పైన నేను ఎగురుచున్నానా?నీవు వేటాడబడుచున్నట్లైతే ఇలా అడుగుము.నేను ఎందుకు మరియు ఎలా వేటాడబడుచున్నాను ?ఒక వేళ నీవు దిగంబరత్వములో నున్నట్లైతే నేను ఏ విధమైన హీన దశలో వున్నాను?అని అడుగుము.ఒక వేళ నీవు మరణము నొందినావని కలకన్నట్లైతే ఈ విధముగా అడుగుము.'నాలో నీ మరణము విధించబోవుచున్న విషయమేది? (గర్వము లేక స్వనీతివంటి విషయములను మరణము విధించుట అయివుండవచ్చును)

కలలో నీకు అనుగ్రహించబడు క్రియలు చిహ్నముల రూపములో వుండునని గుర్తించుము.నీవు మరణము నొందుదువువని కల ద్వారా నీకు తెలియజేప్పబడినట్లైతే ఈ సందర్భమును గూర్చి నీవు ఒక చిత్రమును చూచెదవు.ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు లింకన్ తన మరణమునకు కొద్ది రోజుల ముందె తన కలలో ఒక పెట్టెను చూచెను.నీ జీవితములోని ఘట్టములు కొన్ని కలల ద్వారా బయలు పర్చబడినప్పుడు వాటి అర్థము

తెలుసుకొనుటకు అనుభూతులను మరియు క్రియలను ఉపయోగించుట నేర్చుకొనినట్లైతే ఇతర చిహ్నములను కనుగొనుట బహుసులభమగును.

మీరు కలలో చూచు మనుష్యులు తరచు మీలో నున్న స్వభావమును తెలియ జేప్పును.మీరు ఈ విషయములను దేవుడిని అడిగితెలుసుకోగలరు."నాకు తెలిసినట్లు ఈ వ్యక్తిలో అధిపత్యము చేయుచున్న వ్యక్తిత్వమేది?"అని అడిగి తెలిలికొందురు.అప్పుడు ఆ జవాబు మీకు సమాధమును కలుగజేయును."ఉదాహరణకు అధిపత్యము వహించు వారి నాయకులు పనిలో నిమగ్నులైన వారు మరియు ఇతరత్రా వ్యక్తిత్వములలో నిన్ను ఉంచి ఆ కల ద్వారా దేవుడు నీకు ఏమి తెలియజేప్పగోరుచున్నడో తెలుసుకొనుటకు ప్రయంత్నించుము. ఈ సన్నివేశములో మీ కాపరి ఆత్మీయ పాత్రను పోషించును.ఒక అధ్యక్షుడు లేక రాజు అనగా నాయకత్వము యొక్క లక్షణము, పోలిసు న్యాయాధిపతి మీలో ఉన్న అధిపత్యపు లక్షణాలను తెలియజేప్పును.

కొన్ని మారులు ఒక వ్యక్తిని గూర్చి మీకు దేవుడు చెప్పగోరినట్లయితే ఆ వ్యక్తి పేరు మీకు కలలో వినబడును. సంతోషము లేక కృప లేక యెహోషువా లేక దావీదు వంటి పేరులు మీకు వినబడుట వలన మీ హృదయమునకు వారి పేర్లలో అర్ధమును గూర్చిన లక్షణములను వివరించుట దాని ముఖ్యఉద్దేశమై యుండవచ్చును. లేక ఆ కల యొక్క సారాంశము ఆ పేరులో ఉండవచ్చును. ఉదాహరణకు "షారోను" అని నీ కలలో నీవు విన్నట్లయితే నీ జీవితములో నీవు పంచుకొనవలసిన విషయములను సూచించును. ఒక వ్యక్తి"అనితా కుక్" *(Anita cook)* అను స్నేహితుని పేరు తన కలలో వినెను కాని ఆ కల యొక్క అర్ధము "నేను వంట చేయవలెను " అని చెప్పబడెను.

కొన్ని మారులు దేవుడు లేక తన దూతలు మిమ్మును ప్రత్యక్షముగా మీ కలలో కలుసుకొందురు.

జంతువులు తరచూ మీ ఉద్ధేశమును వర్ణించును ఈ జంతువు నాలో ఉన్న ఏ ఉద్దేశమును చిత్రీకరించుచున్నది?అని అడుగుము. ఇది మీ గృహములో ఉన్న పరిసర ప్రాంతమునకు, మీ వ్యక్తిగత అనుభవములు, పరిశుద్ధగ్రంధము పట్ల మీకు కలిగిన పరిజ్ఞానము మరియు మీ సొంత సంప్రాదాయముపై ఆధారపడియుండును. ఉదాహరణకు ఎద్దు, కోపమును సూచించును. ( నక్క, జిత్తులకు : పిల్లి, ఉత్సుకతకు : గువ్వ, శాంతికి : గ్రద్ద, స్వేచ్ఛకు: పాము, వివేకమునకు : సింహము, గాంభీర్యతకు మరి ఈ విధముగా సూచించును.) పరిశుద్ధగ్రంధము క్రీస్తును సింహముతో పోల్చినది "( యూదా సింహము ") మరియు సాతాను కూడా సింహముతో పోల్చినది "( ఎవడిని మ్రింగుదునో అని చూచుచూ గర్జించు సింహము") వలె కావున కలలో మీరు చూచిన జంతువు యొక్క నిజమైన పోలికను తెలుసుకొనుటకు మీరు పరిశుద్ధాత్మ ఆధారపడవలసిన అవసరత ఉన్నది. మీరు మీ కలలో మీ

ఉద్రేకమును సూచించు ఒక జంతువును చూచిన వెంటనే దానినుండి పారిపోకుండ ఆ జంతువు ఏ విధముగా మార్పు చెందుచున్నదో గమనించాలి. మీ ఉద్రేకములను ఎదుర్కోనుట మంచిది.

మీ కలలో కనపడు సంఖ్యలు నిజ జీవితములోని సంఖ్యలను సూచించు ఘట్టములను వివరించును. నిశ్చయముగా ఈ సంఖ్య మీ జీవితములోని ముఖ్యమైన విషయమును సూచించును. ఉదా : పంచ్రేండు నక్షత్రములను గూర్చి కల కన్నప్పుడు, ఈ పంచ్రేండు నక్షత్రములు తన పంచ్రేండు సహోదరులను సూచించినవి. ( ఆది.కా 37 :1-11 ) ఈ ప్రకారమే పానదాయకుడి కలలో చూచిన మూడు కొమ్మలు మూడు దినములను సూచించెను. (ఆది.కా 39 :12 )మరియు భక్ష్యకారుడు తన కలలో చూచిన మూడు గంపలును మూడు దినములను సూచించెను(ఆది.కా 39:18).ఫరో కలలోను ఏడు ఆవులు, ఏడు సంత్సరము లాయెను ( ఆది.కా 41 : 26 ). కావున కలలో చూచిన సంఖ్య ఖశ్చితముగా నిజ జీవితములోని సంఖ్యలను సూచించుచున్నది. అది నిజముగా ఏ అర్ధము చెప్పుచున్నదో అని గ్రహించుటకు, ప్రార్ధనా, వివేచనాధారములతో పాటు ఆత్మ అనుగ్రహించు ప్రవచన వరము కూడా ముఖ్యము (నీ హృదయములోని కాగితము ద్వారా నిర్ధారించబడును ) .

మీరు ఆత్మలోని అర్ధము పూర్తిగా అనుగ్రహించబడినదని నిర్ధారించబడునంత వరకు చిహ్నము వెంబడి చిహ్నమును జాగ్రత్తగా పరీక్షించి ఆ కలలో కొనసాగుము.

కొన్ని మారులు మీ వ్యక్తిగత జీవితము కన్న ఎక్కువ మీ జీవితములో రహస్యముల యొక్క వివరణను కలలు అనుగ్రహించును. ఒక వేళ మీరు ఈ కలను జాగ్రత్తగా పరిశీలిం చినను దీని వివరణ కొరకు సంపూర్ణముగా పరిశుద్ధాత్మపై ఆధారపడినను మీరు చూచిన చిత్రములను మీరు అర్ధము చేసికొనలేనట్లయితే, మీ ఆత్మీయ ఆలోచనకర్తలను సంప్రదిం చవచ్చును. వారు మీరు చూడలేని కొన్ని గ్రుడ్డి డాగులను చూచి మీ హృదయము మీకు చెప్పబోవు వార్తను బయలుపరచెదరు.

మీ ఆలోచన కర్తలు ఈ కల చూపించు చిహ్నములు మీ జీవితమునకు సంబంధించినవి కావని నిర్ధారించిన యెడల అవి ఇతరులను గూర్చి మీరు పొందిన సూచనలని మీరు అంగీక రించ వచ్చును. ఈ కల ఇతరుల కొరకు మీకనుగ్రహించబడినదని నిర్ధారించు ఒక ముఖ్యమైన సూచన ఇదే. మీరు ఆ కలలో ముఖ్యమైన పాలిభాగస్తుడువి కాక కేవలము దీనిని దూరము నుండి గమనించు వారిగా ఉండుట కొన్ని కలలు మీ గురించి వివరించును.కాని దాని ప్రభావము ఇతరులపై చూపునట్టివిగా ఉండును. ఈ సందర్భములో మీరు మొదట చురుకుగా ఉండెదరు కాని తరువాత కొంతసేపు అయిన తరువాత మీరు కేవలము గమనించు వారివలె మిగిలిపోయెదరు.

## ఈ సూత్రమును చూపించు కొన్ని పరిశుద్ధ గ్రంథమందలి వాటిని గమనించుము :

ఉదాహరణకు క్రింద ఇవ్వబడినవి

ఆది.కా 15 :1-21 : అబ్రాహాము దేవునితో సంభాషించి నిద్రించుట= మీరు మరియు ఇతరులు కలసిన ఉన్న కల.

ఆది. కా 20 :1-18 : అభిమెలెకు మరియు దేవుని సంభాషణ = తనను గూర్చిన కల

ఆది. కా 28:10-22: యాకోబుతో దేవుడు మాటలాడెన= మీరు మరియు ఇతరులు కలసి ఉన్న కల.

ఆది. కా 31: 10-29 : యాకోబు మరియు దేవుని సంభాషణ=తనను గూర్చిన కల

ఆది. కా 37: 1- 11 : యాకోబు మరియు సహోదరుల సంభాషణ=తనను గూర్చిన కల

ఆది. కా 40: 1-23 : పానదాయకుడు మరియు భక్ష్యకారుడు= వారిని గూర్చిన కల

ఆది. కా 41: 1-49 : ఏడు ఆవులను గూర్చి ఫరో కనిన కల= ఇతరులను గూర్చిన కల

ఆది. కా 46: 1-7 : దేవునితో సంభాషించిన ఇశ్రాయేలు=తనను గూర్చిన కల

న్యాయా 7 : 9-18 : రొట్టె ముక్క వారి సైన్యమును కొట్టుట=తనను గూర్చిన కల

1రాజులు 3 : 5-28 : దేవుడు మరియు సలోమాను సంభాషణ=తనను గూర్చిన కల

దాని 2 : 1- 49: రాయితో కొట్టబడిన ప్రతిమ =తనను గూర్చిన కల

దాని 7 : 1- 28: నాలుగు జీవులు = ఇతరులను గూర్చిన కల

దాని 8 : 1- 27: గొఱ్ఱె మరియు మేక=ఇతరులను గూర్చిన కల

దాని 10 : 1-12:13: భయంకరమైన దర్శనము=ఇతరులను గూర్చిన కల

మత్తయి 1 : 20-25: యేసేపుతో దేవుడు మాటలాడెను= తనను గూర్చిన కల

మత్తయి 2 : 3-15 : యోసేపుతో దేవుడు మాటలాడెను= తనను గూర్చిన కల

మత్తయి 2 : 19-23: యోసేపుతో దేవుడు మాట్లాడెను=తనను గూర్చిన కల

**సారాంశము :**

కలలు కన్న వానిని గూర్చి పదకొండు కలలు ;ఇతరులను గూర్చి నాలుగు కలలు ;
ఇతరులు మరియు తనను గూర్చి రెండు కలలు ;

పరిశుద్ధగ్రంధమందలి ఉదాహరణలను బట్టి రెండు ముఖ్యమైన విషయములను గమనించగలము :

1.ఇతరులను గూర్చిన కలలు ప్రవచనముల వలె ఉండెను మరియు అవి రాజులు లేక రాజుకు సలహాచెప్పు వారికిని భవిష్యత్తులో వారి రాజ్యము యొక్క పరిస్థితి వివరణ ఇచ్చునదిగా ఉండెను. ఈ కలలలోని సూత్రమేదనగా, మన బాధ్యతను గుర్తించు

విషయములను గూర్చిన వివరణ మనకు కలగా అనుగ్రహించబడును. మనకు అధికారము లేక మనము ప్రభావముచూపని వానిని గూర్చి మనము దేవుని వద్దనుండి ఏమియు ఆలకించము.

2. ఈ ఇరువురు (అంటే కల కన్నవారు మరియు ఇతరులు) గూర్చిన కలలు కన్నవారి కొరకు మరియు వారి సంతతి కొరకు అనుగ్రహించబడెను. మరియు ఈ విషయముతో సంబంధము లేని వారికి కాక కేవలము అది వారిపై అధికారము కల వారికే ఇది అగ్రహించబడెను.

## ఈ సూత్రమును గుర్తించుకొనుట అత్యంత ప్రాముఖ్యము :

అన్ని రకాల కలలలో చిహ్నాములు, లేక భాషలు ఉండును మరియు ఈ రెండును కలిగిన కలలు కూడా వచ్చుట తధ్యము.

కలలకు అర్ధము చెప్పునపుడు, భాషాంతరము సమానమైన పదములు, పర్యాయములు పర్యాయపదములు మరియు ఒకే శబ్ధమునిచ్చు వేర్వేరు అర్ధములిచ్చు పదములకై జాగ్రత్తగా కనిపెట్టుము. మీరు కెచ్చప్స్ ను( కూరగాయలతో తయారుచేసిన రసము వంటిది)గూర్చి కలుగన్నట్లయితే అది మిమ్మును"క్యాచ్ అప్ "(Catch Up : రమ్ము) అని పిలుచుటకై యుండవచ్చును. మీరు అగ్నిని చూచినట్లయితే" నిప్పుతో చెలగాట మాడవద్దని" మీకు హెచ్చరిక అయి ఉండవచ్చు. గడ్డకట్టిన నీరు మరి ఇట్టి సూచలను చూచినట్లైతే, ఐస్ బర్గ్ ను గూర్చి మిమ్మును హెచ్చరించుటకై యుండవచ్చును. మీ అద్దాలు పగులుట మీరు చూచినట్లయితే మీకు పరిస్థితిని స్పష్టముగా చూచుచున్నారని చెప్పుటకు అయి ఉండవచ్చును. తన వంటగదిలో నిప్పంటుకున్నదని చూపించిన తన కల తన జీర్ణాశయములోని బలహీనతను గూర్చి హెచ్చరించినదని ఒక స్త్రీ చెప్పెను."గాదెలో జన్మించుట",ఇతరుల చెప్పులు తొడుగుకొని ఒక మైలు దూరము ప్రయాణము చేయుట."ఎగురుచున్న కాకి" చీలికలైన నాలుకతో మాట్లాడుట, "చిట్ట చివరి ఘడియ" లాంటివి కలల ద్వారా మనకు కలుగు హెచ్చరికల ఉదాహరణలు. మీ హృదయము మీరు మార్పు చెందవలెనని ఇట్టి ఉదాహరణలను ఉపయోగించవచ్చును.

జాగ్రత్తగా పరిశీలించుము మీ హృదయము సూచించు ఇట్టి విధమైన నిషితమైన చిహ్నాములను గ్రహించుము.

ఇట్టి విధములైన హెచ్చరికలు కలిగిన చిహ్నాములను గ్రహించుటకు వివేకము కలిగియుండుము.

చివరిగా, దేవుడు కృపామయుడని సమస్త విషయముల కొరకైన జ్ఞానమును ఆయన నాకు ప్రసాదించగలడని విశ్వసించి ఆయనపై ఆధారపడుము.ఒక వేళ మీరు పొందుచున్న ఆ కల యొక్క వివరణ పైన చెప్పినదానికి అతీతముగా ఉన్నట్లయితే జడియకుము ఆయన మీకు

తగిన సమయములో ఆలోచన చెప్పుటకు మీకు వెన్నంటియున్నాడు.

## ఆత్మాశ్రయమైన కలలకు అర్ధము చెప్పుటకు సులువైన పద్ధతి :

కలల యొక్క అర్ధము చెప్పుటకు ఉత్తమమైన మార్గమేదనగా మొదట చిహ్నముతో మొదలు పెట్టి దానికి అర్ధము చెప్పుటకు ప్రయత్నించుట తరువాత రెండవ చిహ్నము దాని తదనంతరము మరొకటి ఇలాగున, ఒకదాని తరువాత మరోకదానికి అర్ధము చెప్పుట, ఈ సమయములో నా జీవితము ఏ భాగములో నేను ఈ చిహ్నమును ఎలా అనుభవించుచున్నాను ? అని ఎప్పటికప్పుడు నిన్ను నీవు ప్రశ్నించుకొనుము.

## బాహ్య సంబంధమైన కలలు :

నిజానికి కేవలము మన కలలలో 5% మాత్రమే బాహ్యసంబంధమైనవి. ఈ కల అనగా నిన్ను గూర్చి కొన్ని ఘట్టాలను గూర్చి మాటలాడుట కాక ఆ పరిస్థితి యొక్క సత్యము గూర్చి తెలుసుకొనుటయే. నేను కనుగొన్నదేమిటనగా ఒక వ్యక్తి సరైన బుద్ధిగలవాడైతే అతను తన ఇంటికి దూరముగా ఉన్న విషయములను గూర్చి కలలు కనును.( తన కన్న దూరము ) అంటే ఈ విధముగా సరైన బుద్ధి కలిగిన వారికి ఇట్టి బాహ్యసంబంధమైన కలలను కనుదురు.

ఉదాహరణకు,"కమ్యూనియన్ విత్ గాడ్ "(*Communion With God*)అను పుస్తకములోని బ్రైన్ ప్రిఫరెన్స్ ఇండికేటర్ (*Brain Preference Indicator*)(బుద్ధిని అంచనావేయు పరీక్ష) అను పరిక్షలో ముగ్గురు స్త్రీలు 7.7 మార్కులు సంపాదించుకొనిరి. వీరు హత్యలు, మానభాంగాలు, దొంగతనాలు మరి ఇట్టి విధమైన విషయములను గూర్చి ఆ మరుసటి దినమున ప్రకటింపబడు దిపత్రికలోని విషయములను గూర్చి వీరికి ముందుగానే కలలో చూపించబడెనని వీరు చెప్పగా మేము గ్రహిచితిమి.ఇది నిజ జీవితములో జరుగు సంఘటనల యొక్క బాహ్యసంబంధమైన కలలే, నిశ్చయముగా ఇట్టి విధమైన కలలు అన్ని మారులు భయంకరమైన చిత్రములను చూపును. ఇవి కేవలము నేను వ్యక్తిగతముగా ఎరిగిన ఉదాహరణలు మాత్రమే.

ఆత్మాశ్రయమైన కలలు కన్న బాహ్యసంబంధమైన కలలే సంఘములో పంచుకొనదగినవి. అందునిమిత్తార్ధమే పరిశుద్ధగ్రంథములో ఎక్కువ శాతము కలలు బాహ్యసంబం ధమైన కలల యొక్క కోవకు చెందినవి.

## మీ కల బాహ్యసంబంధమైనదని తెలియజెప్పు సూచనలు :

1. ఆ పనిని నీవు దూరముగా నిలుచుండి చూచుచున్నావు. ఒక వేళ నీవు ఆ కలలో ముఖ్యమైన పాత్రను పోషించుచున్నట్లయితే దానిని నీవు ఆత్మాశ్రయమైన కలగా ఎంచవచ్చు. కలలో ఆ క్రియ జరుగుచుండగా నీవు దూరముగా నిలుచుండి దానిని గమనించుచున్నట్లయితే అది బాహ్యసంబంధమైన కలగా నీవు ఎంచవచ్చు. ఆ కలలో ముఖ్యమైన పాత్రను మొదట పోషించి దాని తదనంతరము నిలుచుండి

గమనించుచున్నట్లయితే అది మీ గురించి మరియు ఇతరులను గూర్చిన కల అని మీరు గ్రహించవలెను.

2. మీరు కలలో చూచిన చిహ్నములకు వాటి పేర్లకు తగిన భావమును సృష్టించుటకు ప్రయత్నించవద్దు.

"ప్రభువా ఈ కల నా జీవితములోని ఏ సంఘటనను సరిచేయవలెననీ బయలుపరచబడెనో దయచేసి నాకు చూపించుము." అని మీరు దేవుని అడగవలెను.ఒక వేళ ఆ కల ఏ విషయమును గూర్చి మాట్లాడుచున్నదో మీ హృదయమునకు గోచరముకాని యెడల మీ హృదయము యొక్క స్థితిని ఎరిగిన ఒక ఆలోచన కర్తను సంప్రదించుము. మరి దీని మర్మమును ఆ ఆలోచనకర్తయును వివరించనట్లయితే ఈ కల అత్మాశ్రయమైనదికాదని మీరు గ్రహించి మీకై మీరు దాని భావమును సృజించగలరన్న నిశ్చయతలోనికి వచ్చి దేవునిపై పూర్తిగా ఆధారపడుము.

## భవిష్యత్తును గూర్చి చెప్పు కలలు :

మనకు కలుగు అనేక కలలు మన భవిష్యత్తుని గూర్చి ఉండును. మనము మన చెడు మార్గముల నుండి తప్పుకోకపోతే మనకు భవిష్యత్తులో కలుగబోవు విషయములను వివరించదగిన కలలు ఉండును.పరిశుద్ధ గ్రంథము వివరించు కలల వలె మరికొన్ని దూరపు భవిష్యత్తును వివరించును. అయితే ముఖ్యముగా ప్రవచన వరమును పొందియున్నవారు, వారు ఇతరుల భవిష్యత్తుని గూర్చిన కలలను కనెదరు కాని ప్రవచన వరము లేనివారు వారు స్వంత భవిష్యత్తుని గూర్చి మాత్రమే కలలు కందురు.

## కలల మూలముగా పనిచేయుటను గూర్చి కొన్ని తలంపులు :

1. కలలు నమ్మదగిన వార్తాహరులు వంటివి. అవి ఒకని హృదయము యొక్క స్థితిని (దానియేలు 2 :30) మరియు ఒకని హృదయములో దేవుని స్వరమును బయలుపరచును(ఆపొ.కా 2 :17). మన హృదయముపై సాతాను లేక దెయ్యము మాటి మాటికి చేయుదాడులను అవి బయలుపరచును.( యోబు 4 : 12-21 లో దెయ్యము మరణము మరియు నిరీక్ష లేని స్థితిని గూర్చి నిందించుచున్న ఉదాహరణను చూచేదము. కల ద్వారా సాతాను మాట్లాడినట్లు పరిశుద్ధగ్రంధమంతంటిలో చెప్పబడిన ఉదాహరణ ఇదే) నా జీవితములో, అది సాతాను నుండి వచ్చిన కల కనుక దానిని లెక్కించవద్దని దేవుడు చెప్పిన సంఘటన ఒకే ఒకటి ఉన్నది. కావున పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్న సత్యమును బట్టి మరియు నా స్వంత జీవితానుభవమును బట్టి, నేను సాతాను లేక దయ్యములను గూర్చి ఎక్కువ కలలుండవని చెప్పగలను.

2. పరిశుద్ధగ్రంధములో మనుష్యులు మెల్కొన్నపుడు వారు కలలపై క్రియలు చేయసాగిరి. మీ కలలపై పనిచేయుడి.

3. మీరు కలిగిన కలలకు అర్థము చెప్పుటలో మీరు సుమారు 5 సంవత్సరముల అనుభవము లేకుండా ఇతరుల కలలకు అర్థము చెప్పుటకు నైపుణ్యముగల వారివలె నటించవద్దు మీరు కేవలం ఆ కలను గురించి వారికి కొన్ని సూచనలు మరియు సలహాలు మాత్రమే ఇవ్వగలరు. కాని మిమ్మును మీరు నిపుణులవలే ఎంచుకొనరాదు.

3. ప్రవచనమువలే కలలో మీకు ఇవ్వబడిన వార్తలు మరియు హెచ్చరికలు ఆ వ్యక్తి యొక్క సమాధానముపై ఆధారపడియుండును(యెహేజ్కేలు 33 : 13-16).

4. మీరు నశింప కుండు నట్లు కల మిమ్మును మార్పునొందుటకు పిలుపునిచ్చియున్నది. మీరు సరియైన రీతిలో దానియందు భాధ్యతవహించిన యెడల ఆ నాశనమును తప్పించుకొందురు.

5. లైంగిక సంబంధమైన కలలను చిహ్నరూపకములుగా చూడవలెను. లైంగిక చర్యను వివాహమునకు గుర్తుగా గ్రహించవలెను, కావున వారు క్రియ(వివాహచర్య) ద్వారా ఏలా జరుగుచున్నది అని ప్రశ్నించుము.మీలో యుద్ధము జరుగుచున్న ఏదైన రెండు విషయముల కలయిక కావచ్చును.

6. మొదట మీరు కల మీకు ప్రసాదించకోరిన వార్తను మీరు స్వీకరించినట్లయితే అదే కల మీకు మాటి మాటికి వచ్చును.

7. భయంకరమైన కలలు స్వస్థతపొందని మీ హృదయముల యొక్క స్థితిని గుర్తుచేయుటకు మీకు కలుగును. స్వస్థతపొందవలెనని మరియు విడుదల చేయబడుటకు మీరు చేయవలసిన ప్రార్ధనా పరిచర్యను అవి మీకు గుర్తుచేయును. నా జీవితములో 15 సంవత్సరములు వచ్చిన భయంకరమైన కల నాలో భయమును పారద్రోలగా అది కూడ అప్పుడు అకస్మాత్తుగా మాయమయ్యెను.

8. సహజసంబంధమైన వివరణ ఎప్పుడు సరియైనదిగా ఎంచబడును.

9. ఒకే రాత్రి ఒక సంఘటనను గూర్చిన కల వరుసగా మీకు అనుగ్రహించబడినట్లయితే,

10. అది మీ అనుమానమునకు సమాధానముగా అనుగ్రహించబడినదని మీరు గ్రహించవలెను.

11. ఈ కల కన్నవారికి పిలుపునిచ్చుచున్నది.

12. మీరు కలని సమీపించినపుడు, ఆ కలను గురించి మీ కేమియుతెలియదని గుర్తించుకొనుము.ఆ కల మరియు ఆ కలను కన్న వారి హృదయము దాని వివరణ మీకు ఇవ్వవలెను.

13. మతము, వేదాంతము,ఉద్రేకములను మరియు మీ చిత్తమును ఆధారము చేసుకొని

దేవునికి దగ్గరగా వెళ్ళుటకు ప్రయత్నించును. దేవుడు తన స్వరమును, ప్రవచనమును, దర్శనమును, మరియు అభిషేకమును ఉపయోగించు ఒక వ్యక్తి యొక్క హృదయ మును మరియు ఆత్మను ధైర్యముగా ఎదుర్కొనును.

14. కలలు దైవికమైన సృజనాత్మకతను బయలుపరచును.అనేకమైన అవిష్కరణలును మరియు నూతన విషయములను కనుగొనుట కలల ద్వారా జరిగును.కాజా మరియు కుట్టు మీషను యొక్క సూది ఈ కల ద్వారానే తెలుపబడెను.బెంజీన్ అణువు యొక్క పరిమాణము కలల ద్వారా కనుగొనబడెను.నేను మీకు ఇప్పుడు తెలియజెప్పినవి కొన్ని ఉదాహణలు మాత్రమే కాని లెక్కకు మించినవి ఇట్టి ఉదాహరణలు .

## కలలను గూర్చి హెచ్చరికలు ???:

1. పరిశుద్ధగ్రంథములో ప్రసంగి 5 :7 లో చెప్పబడిన పగటి కలలను గూర్చి తప్ప మరే కలలను గూర్చి మరి ఏ హెచ్చరికలును లేవు.ఎందుకంటే పరిశుద్ధ గ్రంథములో చెప్పబడిన కలలన్నియు నిర్ధోషమైనవి. వాటిలో ఏ తప్పిదమును లేదు. ఒకవేళ వచ్చినను ఇతర వాటిని వ్యతిరేకించినట్లయితే దానిని సరియైన రీతిలోఅర్ధము చేసుకొనవలసిన అగత్యము మనకున్నది.

2. పరిశుద్ధగ్రంధములో కలలను గూర్చి తెలియజేయబడిన హెచ్చరిక ఒక్కటే ఉన్నది. అదే మనగా మనము ఇతరుల కలలు వినునప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త అవి మిమ్మును నీ దేవుని నుండి దూరపరచి ఇతర దేవతల యొద్దకు చేర్చునేమో జాగ్రత్తపడుడి. ( యిర్మియా 14 :14 ; 23 :16 , 26,32 ; యెహెజ్కేలు 13 : 1,7, 12 : 24 )

## ఒక గుంపులో కలల అర్ధము చెప్పుటకు నియామకములు :

1. మీ గుంపులోని సభ్యులను వారి పుస్తకములను మంచము ప్రక్కన ఉంచి దేవుడు వారికనుగ్రహించిన కలలను వారు మేల్కొనగానే వ్రాయుమని ప్రోత్సహించుము. తరగతి సమయములో చర్చించదలచిన కలలు ఈ మధ్యనే వచ్చినవై యుండవలెను. అంటే ఒక వ్యక్తి తాను నిద్రలోనికి జారుకొనక ముందు తన హృదయము చేయు యోచనలను గూర్చినవిగ ఉండాలి. మరియు గుంపులో పెద్ద కలల కన్నా చిన్న కలలను గూర్చి ఆలోచించుట ఉత్తమము.

2. ఒక గుంపులో ఉన్నప్పుడు , కల కన్న వ్యక్తి కలను గూర్చి తెలుసుకొనుటకు ఇష్టపడనంత దూరము వెళ్ళవద్దు. ఎందుకంటే ఆ విధముగా మీరు అన్ని విషయములను బహిర్గతము చేసిన యెడల వారి రహస్యములను అందరికి ఎదుట చెప్పినవారై ఆ వ్యక్తితో చెలిమిని కోల్పోయెదరేమో జాగ్రత్తపడుడి. కావున ఆ కల కన్న

వ్యక్తి"చాలు నేను ఈ కలను గూర్చి ఇంతే తెలుసుకొనగోరుచున్నాను" అని చెప్పుట ఉత్తమము.

## ఒక గుంపులో కలల అర్థము చెప్పుటకు పద్ధతులు :

### 1. నల్లబల్లను ఉపయోగించుట :

( ఈ కలను భయంకరముగా చిత్రించకుండా ఉత్సాహభరితమైన రీతిలో చూపించుట )

(అ) గుంపులోని వారందరు కల కన్న వ్యక్తి తన కలను వివరించుటకు సమయము నియ్యుడి.

(ఆ) ఆ వ్యక్తి తన కలను వివరించునపుడు, వేరొకరి దానియందలి ముఖ్యమైన మూల వాక్యములను నల్ల బల్లపై వ్రాయమని ప్రోత్సహించుడి.

(ఇ) ఈ విధముగా వ్రాసిన తరువాత ఆ కలలోని మొదటి ముఖ్యమైన మూల వాక్యమును ఉద్దేశించి సభ్యులు చెప్పిన సూచలను మరియు సలహాలను నల్లబల్లపై ఆ వాక్యము క్రింద వ్రాయుము.

(ఈ) ఆ విధముగా కలలోని ఘట్టములన్నియు వ్రాసిన తరువాత ఆ వ్యక్తి వచ్చి ఆ వాక్యములన్నిటిలో తన హృదయమునకు సరియైనవి కావని అనిపించిన వాటిన్నింటిని గ్రహించి గుర్తుపెట్టుటకు సమయమునీయుడి.

(ఉ) ఆ వ్యక్తి ఒకవేళ ఆ కల యొక్క అర్థమును పొందినాడన్న సంతృప్తి తనకు కలిగిన యెడల తన కలను అందరి ఎదుట పంచుకొనునట్లు తనను ప్రోత్సహించుము.

### 2. ముఖ్యమైన ప్రశ్న ఉపయోగించి సమీపించుట :

1 (ఆ) కల కన్న వ్యక్తి తన కలను గట్టిగా చదువును.
(అ) అ కలలో మొట్టమొదటి ఘట్టము మొదలుకొని చివరి ఘట్టము వరకు వివరించిన

తరవాత వినుచున్న వారు క్రింద చెప్పబడిన విధముగా ప్రశ్నించెదరు:

ఆ వ్యక్తిలో ఆ దినము చేయు పవృత్తి గల లక్షణమేమిటి?

ఆ జంతువు మీలోని ఏ ఉద్రేకమును చూపించుచున్నది?

ఈ సమయములో నీ జీవితములో ఏ సంధ్భములో నీవు దీనిని అనుభవించుచున్నావు?

## పెద్దగుంపులోని ప్రదర్శన (సమావేశము) :

(అ) గుంపు యొక్క నాయకుడు ఆ కార్యక్రమములో ఆధిపత్యము వహించుచుండగా పైన చెప్పబడిన మొదటి పద్ధతి ప్రకారము రెండు కలలను మరియు రెండవ పద్దతి ప్రకారము రెండు కలలను వివరించును.

(ఆ) తరువాత తరగతి అంతటిని 5 లేక 6 గురు గల గుంపులుగా చేసి, వారి వ్య క్తిగత కలలను పంచుకొనుటకు సమయమును అనుగ్రహించుము. మీరు ముందుగానే సభ్యులను వారికి కలిగిన కలలను వ్రాత పూర్వకముగా తమతో ఈ సమావేశమునకు తీసికొని రావలసినదిగా కోరుము. పైన చెప్పబడిన పద్ధతులను వారు ఉపయోగించవలసినదిగా వారిని ప్రోత్సహించుము. మరియు వారికి ఏ సహాయము అవసరమని అనిపించినపుడు వారి చేయి ఎత్తిచూపిన యెడల మీరు వారికి తగిన విధముగా సహాయ పడుదురన్న హమి వారికియ్యుము.

ఒక వేళ ఆ సమావేశమును నడిపించుచున్న నాయకుడు ఏ గుంపులోను లేని యెడల తాను వచ్చి ప్రతి గుంపుకు సహాయము చేయవలెను.

## కలలకు అర్ధము చెప్పబడిన ఉదాహరణలు :

నేను దేవుని స్వరమును వినుట, ఆయన దర్శనములను చూచుటకు నేర్చుకొన్న మరుసటి దినము నాకు రెండు కలలు వచ్చెను. నేను నా పరుపు ప్రక్కన పుస్తకమును ఉంచుట మూలముగా నేను వాటి అర్ధమును గూర్చి దేవుని అడిగితిని.

## కల #1 :

ఒక గృహము యొక్క కాపలాదారుడిగా నాకు ఒక నూతన ఉద్యోగము ఇయ్యబడెను. నేను ఆ గృహములో గుర్రముపై స్వారీ చేయుచూ మెట్లను ఎక్కిపోవుచున్నాను. నేను పైనున్న అఖరి మెట్టునకు చేరుకున్నాను. అక్కడ ఒక స్నానాల గది ఉండగా నేను దానిలోనికి ప్రవేశించి శుభ్రము చేసుకొనుటకు ఉన్న వస్తువులను తీసికొంటిని.

## కల యొక్క వివరణ :

ప్రశ్న : "నేను క్రొత్త ఉద్యోగమును ఎలా పొందుకొనెదను?"

సమాధానము : "నేను దేవుని స్వరమును వినుట మరియు ఆయన దర్శనములను చూచుట నేడే ప్రారంభించితిని"

ప్రశ్న : "ఆ గుర్రము మరియు ఆ మెట్లు ఏమి సూచించుచున్నవి?"

సమాధానము : దేవుని దర్శనములను నేను చూచుటకు శక్తినిచ్చిన దేవుని ఆత్మ యొక్క ప్రవాహమును నేను బహు చెడ్డదిగా భావించితిని. ఈ విధముగా జీవించుట నేను ఇప్పుడు నేర్చుకోవాలి.

ప్రశ్న:" నన్ను ఏ విధముగా ఈ త్రోవ మెట్టు పైకి తీసుకొని వెళ్ళును?"

సమాధానము: దేవుని స్వరమును వినుట ,దేవుని దర్శనములను చూచుట దేవునితో నా

నడకను స్థిరపరచి నన్ను ఉన్నత స్థితిలోనికి నడుపును.

ప్రశ్న: శుభ్రపరచు వస్తువులను నేను ఏ విధముగా పొందగలను?

సమాధానము: నా జీవితములోని కొన్ని విషయములను నేను దేవుని స్వరమును వినుట ద్వారా శుభ్రపరచుకొనవచ్చును.

**కల# 2 :**

పైన చెప్పిన కల వచ్చిన రాత్రే :

వాహనాలను నిలుపు స్థలమునుండి నా కారును నేను బయటికి తీసి ఇంజనును ఆపితిని. ఆయినను ఇంజనుఆగకుండా శబ్ధము చేయుచుండెను.

అర్థము :

ప్రశ్న : ఆగుటకు నిరాకరించుచున్న ఏ విషయమును నేను అపుటకు ప్రయత్నిం చుచున్నాను?

సమాధానము : నా ఆలోచనా విధానము, నేను దీనిని దేవుని వైపు మళ్ళించి ఆ ప్రకారము దేవుని స్వరము వినవలెను.

కావున పైన చెప్పిన రెండు కలలు నాకు ఆలోచనచెప్పి నన్నెంతగానో ప్రోత్సహించినవి నేను దేవుని స్వరమును వినుట మరియు ఆయన దర్శనములను చూచుట చెడ్డవని తలంచినను ఆయన నన్ను దాచి మరలా వాటి మాధుర్యమును నాకు చూపెను అయితే వీటి మూలముగా నేనిప్పుడు నా పాత జీవితమునకు స్వస్తిచెప్పి నా జీవితమును దేవుడు పాలించి, నా జీవిత కాలమంతయు నన్ను కాయునట్లు నన్ను నేను ఆయనకు అర్పించితిని.

## మైక్ బాస్టీన్(*Mike Bastien*)కల :

టోరాన్ టో (*Toronto*) విమానాశ్రయ క్రైస్తవ సహవాసము నకు తర్ఫీదు పొందుటకు వచ్చిన 35 మంది కాపరులకు నేను *Communion With God* ఏర్పాటుచేసిన సమావేశములో బోధించుటకు నాకు ఈ మధ్యనే ఒక సదావకాశము కలిగినది. అయితే ఆ వారాంతలో రెవ.మైక్ బాస్టీన్ అను ఒక కాపరికి నేను ఈ విషయములన్నియు అతి వేగముగా చెప్పుచున్నానని చెప్పెను. తరువాత నేను ఆ విధముగా చేయనని నిశ్చయతనిచ్చెను.

అయినను తాను ఈ విషయముల యొక్క వివరణ కలిగిన *Communion With God* క్యాసెట్ లను మరియు విడియోలను తన వెంట తీసికొని వెళ్ళవచ్చునని తెలియజేసితిని. మరి నేను తనకు ఇచ్చిన సలహ తాను సరిగా గ్రహించలేదని తెలుసుకొంటిని, ఎందుకంటే ఒకటి లేక రెండు రోజుల తరువాత మైక్ కు ఒక భయంకరమైన కల వచ్చినది, అని చెప్పుచూ తాను నాకు ఒక మెయిల్ పంపాడు ఆ తరవాత మా ఇరువురు మధ్య జరిగిన ఈ మెయిల్ సంభాషణ క్రింద వ్రాయబడినది. ఈ సంభాషణను మరియు తన కలను మీ అందరితో పంచుకొనుటకు నాకు మైక్ అనుమతినిచ్చినాడు.

**మైక్ నాకు పంపిన కల ఈ ప్రకారముగా ఉన్నది :**

నేను హై ఉన్నత పాఠశాలలో ఉండగా ఆ పాఠశాల బస్సు మా ఇంటికి వచ్చుచుండెను. నేను ఆలస్యము కాగా నేను ఆ బస్సు వచ్చుట చూచి దానిని సమీపించుటకు పరుగున వెళ్ళితిని మా మామగారు ( నా భార్య యొక్క తండ్రిగారు) ఫ్రెడ్ నేను చూచుచుండగా ఆ బస్సును ఎక్కేను. మరియు నేను ఆ బస్సును సమీపించక ముందు అది వెళ్ళిపోయెను. ఆయన నా కోసం ఆగనందుకు నాకు కొంచెము నిరుత్సాహము కలిగెను. ఆ బస్సు నడుపుచున్నది జార్జేనా *(george )* అని నేను చూచుటకు ప్రయత్నించితిని, మరి అది అతనే అని తెలుసుకొంటిని.( నేను ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు అతడే మా బస్సును నడిపేవాడు) వెంటనే ఆ వీధిలోనే ఉన్న ఒక పబ్లిక్ స్కూలు బస్సు రాగా నేను ఆ స్త్రీ యొక్క అనుమతి పొంది అందులో ఎక్కి కూర్చుంటిని. ఆ తరువాత మా ప్రయాణము గురించి నా కేమి గుర్తులేదు. అటు పిమ్మట మామగారిని కలుసుకొని జార్జి నా కొరకు ఆగకుండ ఎందుకు వచ్చినాడని నేను అడినట్లు నాకు గుర్తున్నది. తాను నాకు ఏ మాత్రము అర్ధము కాని సమాధానము చెప్పెను. నేను ఇప్పటికి దాని గురించి గుర్తుచేసుకోలేక ఉన్నాను. ఇదే ఆ కల . నేను చింతించుచున్న సంగతేమనగా మా మామగారు తన 61వ సంవత్సరములో అంటే పోయిన డిశంబరు మాసములో కెన్సర్ తో మరణించెను. మరి అట్లయినచో ఈ కల నాకు ఏ సందేశమిచ్చుచున్నది.

**నా మొదటి జవాబు :**

నీవు సరిగా అర్ధము చేసికొనుటకు నేను నీకు కొన్ని ప్రశ్నలను మరియు కొన్ని సలహాలను ఇవ్వగోరుచున్నాను.

**కలలోని చిహ్నములేవనగా :**

పాఠశాల = మనము విధ్యను అభ్యసించు స్థలము.

బస్సు = మనల్ని ఆ స్థలమునకు చేర్చు వాహనము.

విడిచిపెట్టబడుట = విడిచిపెట్టబడెదనేమో అన్న భయము.

అయితే నిన్ను నీవు ఈలాగున ప్రశ్నించుకో :

" నా జీవితములో ఈ సమయములో నేను ఏమి బోధించబడుచున్నాను.మరియు నేను విడిచిపెట్టబడెదనన్న భయమును కలిగియున్నానా"?

"నా ఉద్దేశములో, నీవు దేవునితో సహవాసము కలిగియుండుటకు బోధించబడుచున్నావు మరియు దీనిలో నీవు పాలిభాగస్తుడవి కాలేవెమోనని నీవు భయమును కలిగియున్నావు. నీవు ఈ భయమును తరగతి సమయములో వ్యక్తపరచితివి. నీ కలలో బహిర్గతము చేయబడినది నీ హృదయములో ఉన్న భయమని నేను గ్రహించితిని.

అయితే నీకు నిరీక్షణ ఉన్నదని దేవుడు నీకు కలలో చూపించియున్నాడు. మరోక బస్సు వచ్చి నిన్ను పాఠశాలకు తీసికొనిపోయినది. కావున నీవు దేవుని బోధను కొన్ని విషయములను పొందలేవన్న భయము కలిగి ఉండనవసరము లేదు దానిని పొందుకొనుటకు మరోక మార్గమున్నది. ఉదాహరణకు దేవునితో సహవాసము (Communion With God) అను పుస్తకమును పూర్తిగా చదువుట, నిన్ను నీకు సహాయకారిగా పొంది క్రైస్తవ నాయకత్వపు విశ్వవిధ్యాలయములో మూడు మాసముల కోర్సు ద్వారా తర్ఫీదు పొందుట, విడియోలను కొనుక్కోనుట, బోధనంతయు కలిగియున్న క్యాసెట్ లను కొనుట C W G అను ఉపాధ్యాయుల పుస్తకమును కొనుట, మీ సంఘములో మంచి ఆలోచనకర్తల సహవాసమును కలిగియుండుట, వంటివి చేయవచ్చును.

నీవు కలలో చూచిన వ్యక్తి సంవత్సరము క్రిందట మరణించెనని చింతించవద్దు. అనేక మారులు మనము కలలో చూచిన వ్యక్తులు మనలో భాగము కలిగిన వారు దీనిని కనుగొనుటకు వారు ఏ భాగమును సూచించుచున్నారో అడుగవలెను.

"ఈ వ్యక్తిలో ఆధిపత్యము గల లక్షణమేమిటి?"అది తెలిసిన తరువాత ఈ వ్యక్తి మీ జీవితములో ఆ లక్షణమును చూపించుటకు కనబడెనని గ్రహించుము. ఆ కల నీవు మరణమొందెదవని చెప్పుట లేదు.

## మైక్ యొక్క రెండవ ఉత్తరము :

"మార్క్, నాకు జవాబును దయచేసినందుకు వందనములు నిజముగా చెప్పవలెనంటే, నేను ఊహించినది ఇది కాదు. నీవు ఇచ్చిన వివరణ బాగున్నది కాని, నా కలలో మా మామయ్యగారు నాకు ఎందుకు కనిపించారు అన్న ప్రశ్న నన్నింకా బాధపరచుచున్నది. ఆయన అంత స్పష్టముగా నాకెందుకు కనిపించారు?ఈ కలలో ఆయన భాగమింకేదైనా ఉన్నదా?

## నా రెండవ జవాబు :

నీవు మా మామయ్యగారిని గారిని గురించి ఎందుకు ఆలోచించుచున్నావు, తన లోని ప్రాముఖ్యమైన లక్షణమేది? అదే దీనికి మూలమైన సూత్రము. నీవు దీనిని సరిగా

కనుక్కోనగలిగినట్లయితే నీ ప్రశ్నకు సమాధానము దొరికినట్లే. ఒక సందేశమును నీ కనుగ్రహించుటకు నీ హృదయము చిత్రములను అనుగ్రహించును.

"ఫ్రెడ్ తన బుద్ధికి ఎక్కువ విలువ నిచ్చు వ్యక్తి గతమును కలిగియున్నాడా లేక తన హృదయమునకు ఎక్కువ విలువనిచ్చునా?

నేను ముందుగా గ్రహించునట్లుగా నీవు నా హృదయమును గూర్చి కాక నీ బుద్ధిని గూర్చి ఆలోచించుచున్నావు.
నీవు విన్న బోధను నీవు గుర్తుంచుకోగలవో లేదో అని భయపడుచున్నావు కావున నీవు పుస్తకములు, క్యాసెట్లు మరియు వీడియోల సహాయమును పొందవచ్చును.

కావున నీ హృదయము దేవునితో సహవాసమనెడి ప్రసంగమును సరిగా అర్ధము చేసుకున్నది. కాని నీ బుద్ధి అంటే మనస్సు దానిని అంగీకరించుట లేదు.
"నీవు ఈ విషయమును గూర్చి ఏమి తలంచుచున్నావు?"

## మైక్ యొక్క చివరి జవాబు :

మార్క్ , ఆహ అవును ఇది నిజమే తాను అట్టి వ్యక్తిత్వమును కలిగియున్నవాడే. మైక్ కు ఆశీర్వాదము కలుగును గాక.

## కలల వివరకు మా లాటి వారి ద్వారా ఒక ఉదాహరణ :

నా వద్ద పనిచేయు ఒక స్త్రీ నా దగ్గరకు క్రింద చెప్పబడిన కలతో వచ్చెను.

కలలో తాను తన ఇంటిలోనికి వెళ్ళిన వెంటనే తనకు పొగ వాసన వచ్చెను. తాను నిప్పుకొరకు వెదకుచూ పైకి వెళ్ళెను. కాని తనకు ఏమియు కనిపించలేదు. తరువాత క్రిందికి వచ్చి చూచెను అక్కడ కూడ తనకు ఏమియు కనిపించలేదు. తాను వంట గదిలోనికి వెళ్ళగా పొగవాసన అధికమాయెను. అక్కడ వెదికినను తాను నిప్పు చూడలేదు అప్పుడు తాను వంటగదిలో క్రింది అరలలో చూడగా మంట బయటికి వచ్చెను తరువాత తను మెల్కోనెను.

ఆ సమయములో ఆ కల ఇచ్చుచున్న సందేశమును మేము గ్రహించలేక పోతిమి. రెండు నెలల తరువాత కడుపులో బాధతో ఆమె వైద్యుని వద్దకు వెళ్ళెను. అప్పుడు ఆమెకు ప్రేగులు ఉబ్బియున్నవని వైద్యుడు నిర్ధారించెను.అటు పిమ్మట తనకు సరైన వైద్య సహాయము ఇయ్యబడెను.

అయితే తనకు రెండు నెలల క్రిందట వచ్చిన కల తన శారీరక అనారోగ్యత గురించి చెప్పుచున్నదా?

తన గృహములో నిప్పంటుకొనెను అని తన కల చెప్పుచున్నది. గృహమనగా తను

నివాసముంటున్న స్థలము తన శరీరము.

వంట గదిలో మంటలు వచ్చెను. వంట గది అంటే మనము తినే స్థలము-మన జీర్ణాశయమును సూచించుచున్నది.

ఆ మంటలు పైన ఉన్న అరలలో లేవు కాని లోపల ఉన్న అరలో కనపడెను. కావున పైన పొట్టలో కాక ప్రేగులలో అనారోగ్యమును సూచించెను.

"ఆ వైద్యుడు చెప్పకముందే తన ప్రేగులకు అపాయము కలిగెనను" రెండు నెలల ముందే ఆ కల నిర్ధారించెను.

ఒక సంవత్సరము తరువాత ఆ కల తనకు మరలా వచ్చెను. తాను వెంటనే వైద్యుని దగ్గరకు వెళ్ళవలసిన అవసరమున్నదని తాను గ్రహించెను. ఆహ! ఎంతటి అద్భుతకరమైన ఆలోచన మనము ఇంతవరకు ఆత్మాశ్రయమైన కల యొక్క ఉదాహరణ ఇది. ఇది తనకు రాబోవు విపత్తును గూర్చి ముందుగానే సందేశమును అనుగ్రహించుచుండెను. ఎంత గొప్ప భాగ్యమిది.

కల అర్థమును వివరించు కళ :

పరిశుద్ధగ్రంథములో కలలు మరియు దర్శనములను వివరించుచున్న 220 వచన భాగములను పరీక్షించుట పరిశుద్ధగ్రంథము ప్రకారము కలలు అర్థము చెప్పుటకు ఉత్తమమైన మార్గము. వీటిలో అనేక వచన భాగములు కలను గూర్చిన కథ అంతయు మనకు వివరించును. పరిశుద్ధగ్రంథమును అనుసరించి కల అర్థము చెప్పుటకు సుమారు 1,000 వచనములకు పైగా పరిశీలించి కనుగొన్న వివరాలు క్రింద వ్రాయబడినవి.

కల కలగన్న వ్యక్తి మరియు దర్శనము అన్న పదములను ఆధారము చేసుకొని ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు చూచెదము మరియు ఈ వివరణలంతటిని ప్రార్థనాపూర్వకముగా జరిగించెదము.

కలల ద్వారా దేవుడు మనతో మాట్లాడు పద్ధతిని నేర్చుకొందము. కలలో ఉపయోగించిన భాషను మనము పరిక్షించెదము.

పరిశుద్ధగ్రంథములో చిహ్నముల రూపములో ఉన్న భాషను అనేక కలలలో ఉపయోగించబడెను. కొన్ని సంఘటనలలో ఈ చిహ్నముల వివరణ చెప్పబడిన తరువాత కల వివరించబడెను. మనకు వచ్చు కలలలోని చిహ్నములను సులువుగా అర్థము చేసికొనుటకు మనము ఈ వివరణలను చూచి గ్రహించెదము.

కొన్ని చిహ్ననములకు సార్వత్రికమైన అర్థము కలదు. మరికొన్ని కలలకు కేవలము ఆ పరిస్థితికి సంబంధించిన అర్థము మాత్రమే ఉండును. ఇది కేవలము పరిశుద్ధగ్రంథమునకు సంబంధించిన విషయములలోని సత్యమని నిరూపించబడలేదు కాని నేటి దినమున మనము చూచుచున్న పగటి కలలకు కూడ వర్తించును.

"దేవుడే సరియైన వివరణను అనుగ్రహించును"అని మనము అనుకొనెదము. కావున మనము ఆయన ముందర మన కలలను అర్పించి దీనికి సరిగా అర్థము చెప్పునట్లు ఆయనపై పూర్తిగా ఆధారపడెదము. మనము సహవాసముతోను మరియు జాగ్రత్తగా వ్రాయుట ద్వారా కల మర్మమును తెలుసుకొనగలము.

దేవుడు ఆదికాండము మొదలుకొని ప్రకటన వరకు కలల ద్వారా మాటలాడెను అన్న సంగతి నిశ్చయమే, మరియు ఆయన ఎన్నడును ఈ పద్ధతిని అంతము చేసెనని చెప్పబడలేదు. కావున, సంఘము మరలా తన చెవులు తెరచుకొని దేవుని స్వరమును వినుటకు ప్రారంభించుటకు ఇదే అనుకూలమైన సమయము.

మనము చదువుచుండగా మనము ఇలా ప్రార్థించవలెను.

ప్రభువా కలలు మరియు వాటి వివరణను గురించి నీవు చూపించవలెనని ఆశపడుచున్న విషయములను దయచేసి చూపించుము.

ఈ పరిశోధన పుస్తకములో తరగతి గదిలో చర్చించుటకు తగిన సూచనలు మరియు నడిపింపు ఇవ్వబడినది. దీనిని ఉపాధ్యాయుని మార్గదర్శితో పాటు చర్చించుట మంచిది.
(భాగము 2 )

మీకు ఇవ్వబడిన వ్రాత పని మీరు కలలు మరియు దర్శనములను సరిగా అర్థము చేసుకొని మంచి అనుభవమును పొందవలెని అనుగ్రహించబడెను.మీరు ఇవి పూర్తి చేసిన కొలది ప్రతి స్త్రీ మరియు పురుషుని జీవితములో ఈ కలలు మరియు దర్శనముల ప్రాముఖ్యమును తెలిసికొందురు. ఎందుకంటే ఆదికాండము మొదలుకొని ప్రకటన వరకు ఈ విధముగనే జరిగెను. మీరు ఈ ప్రశ్నలకు సమాధానము చెప్పవలెనని ఈ వాక్యభాగములను చదువవద్దు కాని దేవుని పై పూర్తిగా ఆధారపడి ధ్యానపూర్వకముగా చదువుడి. అప్పుడు దేవుడు తన సత్యమును మీకు బయలుపరచును. దేవుడు మీకు చూపించిన విషయమే తరగతిలో మనము చర్చించు ముఖ్యమైన భాగమైయుండును. పంచుకొనుటకు సిద్ధముగా ఉండుము.

కేవలము మనము మెలకువతో ఉన్న సమయములోనే దేవుడు మనతో సహవాసము చేయడు కాని రాత్రి జాములో కూడ కలల ద్వారా మనతో మాటలాడును.

**కీర్తనలు 16 :7 ను గమనించుము.**

విధ్యార్థి,చేప మరియు అగస్సీజ్ :

మీరు లేఖన భాగములను చదువుచుండగా ఈ విధ్యార్థి, చేప మరియు అగస్సీజ్ అను పత్రిక మీకు సహాయము చేయును కావున దీనిని జాగ్రత్తగా చదివి ధ్యానపూర్వకముగా పరీక్షించుము.

15సంవత్సరముల మునుపు నేను ప్రొఫెసర్ అగస్సీజ్ గారి లేబొరేటరిలోనికి ప్రవేశించి ఈ సైంటిఫిక్ స్కూలులో "నేచురల్ హిస్టరీ" విభాగములో విధ్యార్థిగా చేరితిని తాను నా గురిని

గురించి, నా లక్ష్యమును ఉద్దేశించి నాకు కలిగిన జ్ఞానమును పరీక్షించుటకు కొన్ని ప్రశ్నలు వేసెను.మరియు చివరిగా, నేను జంతుశాస్త్రము అను శాఖలో నన్ను స్థిరపరచుటకు ఇష్టపడుచున్నారనో లేదో తెలుసుకొనెను.

"నీవు ఎప్పుడు ప్రారంభించాలనుకుంటున్నావు?"అని తాను అడిగెను.

"ఇప్పుడే"అని నేను జవాబుచెప్పాను.

బహుశా ఇది తనకు చాలా నచ్చిందనుకుంటా అందుకే వెంటనే శబాష్ అని చెప్పి లోపలికి వెళ్ళి ఒక పెద్ద గాజు జాడిలో ఉన్న ఒక జీవిని చూపించెను.

"ఈ చేపను తీసికొనుము" అని ఆయన చెప్పెను. దీనిని చూడుము దీని పేరు హీమ్యలాన్ (Heamulon)నేను ఇప్పుడు చూచిన ఈ జీవి పేరు నిన్ను పలుమార్లు అడిగెదను"

అలా చెప్పి తాను వెళ్ళిపోయెను కాని ఆ మరుక్షణమే వచ్చి ఈ సీసాను జాగ్రత్తగా చూసుకోమని నాకు చెప్పెను.

వీటిని జాగ్రత్తగా దాయలేని వాడు ప్రకృతిని పరిశీలించుటకు యోగ్యుడు కాడు అని ఆయన చెప్పెను.

నేను ఈ చేప ఉన్న జాడీని ఎప్పుడు ఒక పళ్ళెములో ఉంచి దానికి కావలసిన ఏర్పాట్లన్ని చేస్తూ ఉండేవాడిని. నేడు పరిశోధనల కొరకు ఉపయోగించుచున్న జాడీలవంటివి కావవి వాటికి గట్టి మూతలు ఉండేవి కావు, ఎప్పుడు దానిలో ఉన్న ద్వారము కుదుపులకు కారుతూ ఉండేది. దానిపైన పెట్టుటకు ఉపయోగించిన మూతలు రకరకాల పురుగులతో తినివేయబడి ఉండేవి మరియు చాలా రోజులు కదిలించకుండా ఉండుటచేత దుమ్ముకొట్టుకొని ఉండును. ఎన్ మాలజీ(పురుగుల శాస్త్రము)ఇక్తియాలజీ(చేప)కన్నా శుభ్రమైన వైద్యశాస్త్రము. కాని అయిష్టముగా ఆ జాడి మూత విప్పుచుండెను. మరి ప్రొఫెసర్ గారి ఈ ఉదాహరణ ఈ శాస్త్రమునకు వ్యతిరేకముగా ఉండెను. ఆ మూత విప్పగా పూర్వకాలము నుంచి దాచియుంచిన చేప కంపు కొట్టుచుండెను.మరి దానిని గమనించి ప్రొఫెసర్ గారి కొరకు చూడగా తాను అక్కడ లేకపోయెను.

తరువాత పది నిమిషములపాటు నేను ఆయన కొరకు వెదకుట ప్రారంభించితిని. అయితే ఆయన ఆ మ్యూజియం విడచి వెళ్ళినాడని నేను తెలుసుకొంటిని. నేను అక్కడ దాచియుంచిన కొన్ని విచిత్రమైన జంతువులను చూచుచూ నా నమూన ఉన్న జాడి యొద్దకు రాగా దానిలో ఉన్న ద్రావకము పూర్తిగా ఎండిపోవుట నేను గమనించితిని. వెంటనే అక్కడ ఉన్న ద్రావకమును ఆ చేపపై నేను క్రుమ్మరించితిని. అప్పుడది తన మునుపటి స్థితిని చేరుకొనెను. నేను ఉత్సహాముతో దానిని పరీక్షించితిని. అరగంట అయిపోయినది, గంట మరి రెండు గంటలు దాటినవి దానిని చూస్తూ ఉండగా నాకు ఇక దానిపై ఇష్టము మరియు ఆసక్తి తగ్గగా భోజనమునకు సమయమయినదని తలంచి నేను ఆ జాడిని మరలా దాని స్థానములో ఉంచి

వెళ్ళిపోయితిని. ఒక గంటసేపు నేను హాయిగా ఉండితిని.

నేను తిరిగి వచ్చిన తరువాత, ప్రొఫెసర్ ఆగస్సీజ్ మ్యూజియమునకు వచ్చి వెళ్ళియున్నాడని చాలా సేపు వరకు తిరిగి రాడని తెలుసుకొంటిని.నా సహ విద్యార్థులంతా ముచ్చట్లలో నిమగ్నులైయుండిరి. నేను చాలా రోతగా ఉన్న ఆ చేపను నెమ్మదిగా బయటికి తీసితిని. పరకరములను ఉపయోగించుట నిషేదమైనందున, నా రెండు చేతులు , నా రెండు కనులు మరియు నా చేప మాత్రమే నా పరిశోధనలో భాగమాయెను. తాను దాని పళ్ళు ఎంత పదునైనవో తెలుసుకొనుటకు నా వ్రేళ్ళు దాని గొంతులోనికి పెట్టి చూచితిని. నేను దానిపైనున్న పొలుసును లెక్కించుట మొదలుపెట్టినఅంతా అంతకన్న వ్యర్థమైన పని మరొకటి లేదని నిర్ధారించబడితిని. అప్పుడొక సంతోషకరమైన తలంపు ఒకటి నా మనస్సును తట్టెను. నేను ఈ చేప చిత్రమును వేసి ఈ జీవికి గల నూతన లక్షణములను నేను తెలుసుకొనుట ప్రారంభించితిని. ఆ సమయములోనే ప్రొఫెసర్ గారు వచ్చెను.

"ఇది నిజమే" అని తాను చెప్పెను ఒక పెన్సిలే ఒకనికి గల ఉత్తమమైన కన్ను. మీ జాడిలోని జీవిని ఇంకా తడిగా ఉంచి ఆ జాడి మూత బిగించియుండుట చూచి నేను బహు సంతోషించుచున్నాను. ఈ విధమైన ప్రోత్సహకరమైన మాటలతో "అయితే ఇది ఎలా ఉన్నది?" అని ఆయన నన్ను ప్రశ్నించెను.

వాటి భాగముల పేర్లు నాకు ఇంక సరిగా తెలియక పోయినను నేను వాటిని వివరించుచుండగా తాను జాగ్రత్తగా ఆలకించెను. మెప్పలు , మరియు కదిలించగల దాని నోరు(ఒపర్కులరి : *Operalum* ) తల భాగములోని రంధ్రములు, మందముగా ఉన్న పెదవులు, చీలికలతో ఉన్న తోక, రెప్పలు లేని కన్నులు ,ముళ్ళవలెనున్న రెక్కలు మరియు కుదించబడి,ధనురాకారములో ఉన్న శరీరము నేను ముగించిన తరువాత, తాను నేను ఇంక ఏదో చెప్పాలన్నట్లుగా వేచిచూచుచుండెను. మరియు తాను నిరుత్సాహములో, "నీవు జాగ్రత్తగా గమనించలేదు కదా" అని చెప్పెను. నీ కనుల ముందు చేప కనబడుచున్నట్లే నీవు దానిలోని ప్రాముఖ్యమైన భాగమును గమనించలేదు. మరలా చూడు, మరలా చూడు అవి తాను నన్ను నా విశధమునకు విడిచిపెట్టెను.

నాలో ఆసక్తి చోటుచేసుకొనెను. నేను బాగా క్షిణించిపోతిని దరిద్య్రమైన చేపను గురించి నేనింకా ఏమి తెలుసుకోవాలి? కాని ఇప్పుడైన నేను దృనిశ్చయతతో నాకు చిత్తపూర్వకముగా ఒక క్రోత్తవిషయము తరువాత మరొకటి తెలుసుకొనుట మొదలుపెట్టితిని., ప్రోఫెసర్ గారు విమర్శించుట మానునంత వరకు నేనిలాగు ప్రయాసపడితిని. ఆ మధ్యాహ్న సమయము త్వరితముగా దాటెను. అప్పుడు ప్రోఫెసర్ గారు వచ్చి ఇలా అడిగెను.

"నీ వింకా దానిని చూచుచున్నా లేదు" అని చెప్పితిని. నేను చూచుటలేదని నిశ్చయత నాకున్నది కాని మునుపు చూచినంత చిన్నగానే నేనిప్పుడు దానిని చూచుచున్నాను.
అది ఉత్తమమైనదే, అని తాను ఏకాగ్రతతో చెప్పెను. కాని నేను ఇప్పుడు నీవు చెప్పునది

వినను, ఈ చేపను ప్రక్కన ఉంచి నీ ఇంటికి వెళ్ళుము. బహుశా రేపు ఉదయానికి నీవు ఉత్తమమైన జవాబుతో సిద్ధముగా ఉండెదవేమో నీవు ఈ చేపను చూడక ముందు నేను నిన్ను పరీక్షించెదను.

ఇది నాకు బహు అసంతృప్తికరముగా అనిపించెను.ఎందుకంటే నేను ఈ చేప నా కనులయెదుట లేకుండనే నేను రాత్రంత దాని గురించి ఆలోచించుటయేకాక మరుసటి రోజు ఉదయమున నేను వ్రాసిన వివరములను చదువకుండా అ విషయములను ఉన్నవి ఉన్నట్టు చెప్పవలెను.ఈ విధముగా ఈ రెండు ఆలోచనలతో చార్లెస్ చెరువు మార్గము గుండా మా ఇంటికి నడిచి వెళ్ళితిని.

## మరుసటి రోజు ఉదయాన్నే ఆ ప్రొఫెసరు గారి పరిచయ వాక్యాలు :

ఇదిగో మన ముందర అన్ని విషయములను పరీక్షిగా తెలుసుకొనవలెనని ఉత్సాహము గల ఒక వ్యక్తి నిలుచున్నాడు.

"మరి చేప రెండు ప్రక్కల శరీర భాగము జతలుగా ఉండుట దాని ప్రత్యేకత?" అని నేను అడిగితిని.తాను,విని ఎంతగానో సంతోషించి " అవును , ఖచ్చితముగా అవును ! " అని చెప్పెను.తాను సంతోషించిన సంగతి నిర్ధారించబడిన నేను అప్పుడు తరువాత ఏమి చేయవలెను అని అడిగితిని.

"నీ చెపను చూడుము !" అని చెప్పి తాను నక్కడ ఆ చేపతో ఒంటరిగా వదలి వెళ్ళిపోయెను.కొంతసేపటి తరువాత ఆయన నా యొద్దకు వచ్చి నా నూతన పట్టికను వినెను.

" ఇది మంచిది , మంచిది ! " అని జవాబు చెప్పెను." కాని ఇదే సమస్తము కాదు , నీవింకా దానిని పరీక్షించుము." ఈ విధముగా మూడు దీర్ఘ మైన దినములు ఆయన అ చేపను నా కనులు ముందుంచు దానిని పరీక్షించమని చెప్పెను." 'చూడుము గమనించుము!" అని ఆయన నన్ను మాటి మాటికి ప్రోత్సహించుచుండెను.

నేను శాస్త్రమును గురించి నేర్చుకొనే పాఠములో ఇదే ఉత్తమమైన పాఠము.ఒక విషయమును గూర్చి నిషితముగా తెలుసుకొనుటకు దానిని పరీక్షగా చూచుటయే ఉత్తమమైన మార్గము.అ ప్రొఫెసర్ గారి విధ్యార్ధిగా నేను ఈ లక్షణము తన యొద్ద నుండి సంక్రమించినది.నేను ఈ నా స్వాస్త్యమును అమ్మివేయవలెనన్న అమ్మలేను మరియు నా నుండి కూడా దూరము చేయలేను.అంతట అమూల్యమైన వారసత్వము.

ఒక సంవత్సరము తరువాత మలో కొందరము కొన్ని వింతగా ఉన్న జంతువుల చిత్రములను నల్ల బల్లపై వేసి మమ్ముమను మేము ఆశ్చర్యచికితులను చేసితిమి.స్టార్ పిష్ విచిత్రమైన రూపము కలిగిన కప్పలు ,హైడ్రాను పోలిన తల గల పురుగులు మరియు ఇట్టి విధమైన రకరకాల చిత్రములను వేసితిమి.అప్పుడు మా ప్రొఫెసరు గారు వచ్చి చూచి మావలెనే ఆశ్చర్యపొయెను.ఆయన చేపలను చూచెను.

" ఇవన్నియు హీమ్యులాన్ చేపలే" అని ఆయన చెప్పెను. నిజమే.నేటి వరకు నేను చేప బొమ్మను వేయుటకు ప్రయత్నించిన యెడల హీమ్యులన్ తప్ప మరేదియు గీయలేను.

నాలుగవ దినమున ఈ కొవకు చెందిన మరొక చేప దాని ప్రక్కన ఉంచబడెను.మరియు వాటి యందలి సమానమైన పోలికలు వ్యత్యసములు గుర్తించుమని నాకు చెప్పబడెను.ఇలా ఒకటి వెంబడి ఒకటి దాని కుటుంబమంత నా ముందుంచబడెను.ఈ విధముగా ఆ బల్ల అంతటిని జాడీలు పూర్తిగా అక్రమించెను.పోను పోను ఈ కంపు ఇంపైన సువాసనగా మారెను.

ఆ ప్రకారమే హీమ్యులన్ చేపల గుంపంతయు నా కనులకు కనబడెను.మరియు వారిని కోసి వాటిలోని భాగములను బయటకు తీసి పరీక్షించి మరల క్రమముగా పెట్టుటకు అగస్సీజ్ నాకు తర్ఫీతు నిచ్చినందున అ పద్ధతిని పూర్తిగా నేర్చుకొన్నవాడనై నేను ఆ పనిలో నిమగ్నుడనైతిని.

"ఈ దైవ సూత్రమును నెరవేర్చలేని నిజాలు నిరర్ధకములు" అని ఆయన చెప్పేవాడు.

ఎనిమిదవ మాసము అంతములో నేను ఆ స్నేహితులను విడిచి పురుగులతో సాంఘుత్యము చేయుట మొదలు పెట్టితిని.కాని నాకు అభిరుచి గల శాస్త్రములో నాకున్న సవంత్సరముల అనుభవము కన్న ఈ అనుభవము వలన నాకు అధిక లాభము కలిగెను.

క్రిందున ఖాళీ స్థలములో ఈ పత్రికలోని సూత్రముల పట్టిక తయారు చేసి విధ్యకు సహాయపడనెమో చూడుము.తరువాత వాటిని ఉపయోగించుము.మరల చెప్పుచున్నాను. తరువాత వాటిని ఉపయోగించుము.నీవు దేవుని వాక్యమును ధ్యానించునప్పుడు,సూత్రము మార్గముగా మారునంతగా వాటిని ఉపయోగించుము.

ప్రవచన సత్యములను తెలియజేయుటకు తరగతి గదియే అనుకులమైన సమయము.ఇది దేవుని హృదయము , ఉపాధ్యాడు మరియు విధ్యార్థి మధ్య సంభాషించుటకు ముఖ్యమైన సత్యము.ప్రవచన సత్యము సజీవులైన వారికి జీవవాక్యము.మనలో జీవించుచున్నప్పుడే మనము అనుభవించుచున్నదదే.అది కేవలము వ్రాయబడిన సత్యము కాదు. మన జీవితమంత శరీరధారిగా ఉన్నసత్యమది.కావున తరగతి సమయములో కేవలం వ్రాసియున్నదానిపై మీదృష్టిని కేంద్రీకరించరాదు.మనము అనుభవించుచున్న జీవిత సత్యముపై మన దృష్టి కేంద్రరించవద్దు.జీవమును గూర్చి చర్చించుట వ్రాసియున్న వాక్యమును గూర్చి చర్చించుటలో సమానము.ఈ రెండిటి కూటమిలో జ్ఞానము మరియు పరిపక్వత ఖచ్చితముగా కనబడును.

మన గురి ఒక అధ్యాయమును పూర్తిగా చదువుట కాదు కాని దాని యందలి సత్యమును జీర్ణించుకొనుట కావున ఈ గైడులో ఇవ్వబడిన సమాచారమంతటిని మీరు చదువనవసరము లేదు.కాని దాని యందలి జీవిత సత్యాలను తెలుసుకొని తెలియజేప్పుట ఉత్తమము.

# సమావేశము 1 - కోర్సు వివరాలు

## ఉద్ధేశ్యము :

1.కోర్సు వివరాలను తెలియజేయుట.

2.కలలనగా దేవుడు మనతో సంభాషించి ఒక ముఖ్యమైన భాష అన్న సత్యమును స్థాపించుట,

## అ.పరిచయము

1.ఆరాధన
2.ప్రార్ధన
3.వ్యక్తిగత పరిచయము మరియు హాజరు

## ఆ.కోర్సు వివరాలు

1.కోర్సులో ఉన్న విషయాలను నేర్పుట
2.విషయ సూచికలో చెప్పబడిన అవసరమైన భాగములను నేర్పుట
3.ఒక కలనుసమరియు దాని అర్థమును వివరించుట

## 4.అర్థములు :

**కల :** నేను నింద్రించు సమయములో నా హృదయమునకు దేవుడు లేక బోధకుడి ఆలోచన నిచ్చుట.

**దర్శనము :** మన మెలకువగా ఉన్నప్పుడు వచ్చు కల.

## పరిశుద్ధగ్రంథమందలి వివరణ-కలల ద్వారా దేవుడు మాట్లాడును.

1. సంఖ్యాకాండము 12 : 6 "నా మాటలు వినుడిః మీలో ప్రవక్తఉండిన యెడల యెహోవానగు నేను దర్శనమిచ్చి అతడు నన్ను తెలుసుకొనునట్లు కలలో అతనితో మాటలాడుదును.
2. 1సమూయేలు 26 : 6 కలలు : దేవుడు మనుష్యులతో సంభాషించు ఒక మార్గము.
3. ఆ.కా నుండి ప్రకటన వరకు( అ. కా 15 ః 12 నుండి ప్రకటన గ్రంధముఅంతా )
4. యోబు 33 :12-18 : దేవుడు మనలను పిలుచుటకు కలలను ఉపయోగించెను.
5. దానియేలు 2:27-30 : "మీ మనస్సు చేయు యోచనలను తెలుసుకొనుము( అంటే హృదయము )"

విదేశియులు అనేకులు ఆరాధనచేయుట ద్వారా, లేక మంచి చదువును అభ్యసించుట ద్వారా లేక అనుభవములచేత మానవుడు దేవుని కనుగొనగలడని విశ్వసించిరి. కలలు మనలను దేవునితో ఒక వ్య క్తిగత, సంబంధములోనికి తీసుకొని వెళ్లును.
ఈ. విరామము.

## సమావేశము-2

మీ కలలకు అర్ధము చెప్పుటకు సూచనలు :

ఉద్దేశముః- విధ్యార్ధులు తమంతట తాముగా వారి కలను అర్ధముచేసుకొనుటకు వారికి ఒక ఖశ్చితమైన పునాదిని అనుగ్రహించుట(*Morton kelsey* )ద్వారా రచించబడిన*Adventure Inword* అను పుస్తకములోని 7వ అధ్యాయమును చదువుము.

### అ. పరిచయము :

1. ప్రతి రాత్రి ప్రతి ఒక్కరు సుమారు 1-1-బై 2 గంటల సేపు కల కంటాడు (6లేక 7 వేర్వేరు కలలు)
   ఒక వేళ 5 రాత్రుల వరకు ఒకనికి నిద్ర పట్టనిచో 8 గంటల నిద్రలో ముప్పది కలలు కనెదరు.
   ఒక మారు 1960 లో అమెరికన్ ***psychiatric Association***తో మాట్లాడుచున్న***Dr. Dement*** తన ప్రసంగమును ఈ మాటలలో ముగించెను.
   "చాలా కాలము వరకు ఎవడైనను కలలు కనలేకుండా ఉన్నట్లయితే అది ఒక విధమైన విపత్తునకు దారి తీయును."
   "కలలే మన నిద్రకు సంరక్షకులు"అని ***Freud*** చెప్పెను.

"మన మానసిక ఆరోగ్యమును కలలు సంరక్షించును "అనునది *Dr. Dement* గారి పరిశోధనల సారము.

*Dreams: God's forgotten language, john sanford* గారు వ్రాసిన పుస్తకములోనుండి
పొందినవి.) పేజి 121.

2. కల అనగా మన అంతరంగ పురుషుడు మనతో సంభాషించుటకు ఉపయోగించు పనిముట్టు వంటిది.

## ఆ. మీ కలలకు అర్ధము చెప్పుటకు 17 వ సూచన :

ఈ కోర్సు యొక్క ముఖ్య ఉద్దేశము మీరు కలలను వ్రాసి వాటి అర్ధములను దేవుని యొద్దనుండి స్వీకరించుట అయి ఉండగా. మేము కలలకు అర్ధము చెప్పుటకు కొన్ని ముఖ్యమైన సూత్రములను మీకు తెలియచేసెదము.

*Morton kelsey* వ్రాసిన *Adventure In words* అను పుస్తకములో 7 వ అధ్యాయము , పేజీలు 105-122.

## ఇ. అందరికి వర్తించును :

మీకు ఈ మధ్యనే వచ్చిన కలను మరియు దాని భావమును వివరించలేము. మీ తరగతిలో ఉన్నవారిలో ఒకరిని ఈ ప్రకారము చేయమని ప్రోత్సహించుము.

ఈ. వ్యక్తిగత యోగ్యత ( 20 నిమిషాలు )

సమయము అనుకూలించినచో, ముగ్గురు ముగ్గురు విధ్యార్ధులున్న చిన్న గుంపులుగా విడిపోయి, మీరు కలల ద్వారా పొందిన అనుభవములను పంచుకొనుము.

2-9 సమావేశములకు సూచించబడి పత్రము యొక్క బాహ్యారూపము.

1. మొదటి భాగములో ఉన్న అభ్యాసములకు జవాబు వ్రాయుటకు సహయము చేయు కొన్ని సూచనలను మీరు తరువాత పుటములలో చూచెదరు. ఈ వచనములను జాగ్రత్తగా పరీక్షించుటకు తరగతిలో తగినంత సమయమును వెచ్చించవలెను.

2. పరిశోధన పుటములను పూర్తిచేయుటకు ప్రతి విధ్యార్ధి వారమంతా పనిచేయవలెనని తెలియచేయుము. పొందిన అంతరార్ధములను మరియు క్రొత్త విషయములను తరగతిలో పంచుకొనుటకు సిద్ధపడిరావలెనని ప్రోత్సహించును.

3. వారు చదివిన వాటిలోనుండి వారు తెలుసుకున్న విషయములను పంచుకొనుటకు

సిద్ధముగా ఉండవలెనని ప్రతి యొక్క విధ్యార్ధునికి వివరించుడి. తరగతిలో విషయము యొక్కచర్చకు ఇది దోహదపడుతుంది.

4. ఉపాధ్యాయునిగా మీరు మీ తలంపులను మరియు అంతరార్ధములను పంచుకొనుటకు సిద్ధపాటు కలిగియుండి చర్చించదగిన కొన్ని ప్రశ్నలతో తరగతికి రాగలరు.

5. అన్ని పనులలోని సమయమును సరిగా వెచ్చించుము.చర్చలో ప్రతి యొక్క విధ్యార్ధి భాగమును పంచుకొనుటకు ప్రయత్నించుము.వారిలో ఉన్న సత్యమును పంచుకొనునట్లు విధ్యార్ధులను ప్రోత్సహించుము.

6. ప్రతి వారము చిన్న గుంపులలో తమ కలలను చర్చించునట్టు చూడుము.తరగతిలో ఉన్న విధ్యార్ధులు ముగ్గురు ముగ్గురున్న గుంపులుగా ఉండనిమ్ము.ప్రతి గుంపు తన నాయకునిఎన్నుకోవలెనని ప్రోత్సహించుము.

అ. గుంపులో ప్రతి వాడు మాటలాడునట్లు చూచుటకు ప్రతివాడు తమ కల మరియు దాని అర్ధమును చెప్పవలసినదిగా ప్రోత్సహించుము.

ఆ. వారి కలలకు అర్ధమును వివరించుటకు అవసరమైతే సహాయము అందించబడునని తెలియజేయుటకు.

ఇ. గుంపులో ఉన్నవారు చర్చకు అంశమును ఎన్నిక చేసుకొనవలెను మరియు ఆ చిన్న గుంపులు చర్చను వివరించుటకు ఒక వ్యక్తిని ఎన్నుకొవలెను.అ తరువాత అతడు కల మరియు దాని అర్ధమును వివరించును.

7. గుంపులలో కోంత సమయము చర్చించుకొన్న తరువాత తరగతిలోని వారందరు అ కలను చర్చించుటకు సమయమునిమ్ము.విధ్యార్ధులను తమ సలహాలను చెప్పమని కోరుము.వాటిని చర్చించుము.కలలు మరియు దర్శనములకు అర్ధము చెప్పుటకు సాధన ముఖ్యమని వారు తెలుసుకొనునట్లు వివరించుము.

8. ఒక తరగతి యొక్క కాల వ్యవధిని వివరించు బహ్యారూపముః

అ. లేఖనములను చదువి చర్చించి చర్చించు సమయము - 45 నిమిషాలు.

ఆ. మీ పుస్తకములోని విషయాలను చదివి చర్చించు సమయము - 30 నిమిషాలు

ఇ. చిన్న గుంపులో కల/దర్శనములను పంచుకొనుట - 15 నిమిషాలు

ఈ. పెద్ద గుంపులో కల/దర్శనములను పంచుకొనుట - 30 నిమిషాలు

**సమావేశము 10 :**

ప్రార్థించుకొనుటకు వీలుగా ఉన్న చోటును ముందుగా ఏర్పాటు చేసుకొని తరగతి సమయము కన్నా ముందు అచ్చట కొంతసేపు గడుపుము.*Adventure Inward* పుస్తకములో 9వ అధ్యాయము ,పేజిలు 141 : 154లో వివరించబడినట్లు విధ్యార్థులను దర్శనాను భావములో నడిపించుము.ఇది ఇప్పుడు చదువుము.

సాయంసమయములో మంచి ఆరాధన మరియు ప్రార్ధనతో ప్రారంభించుము.తరువాత నీ గురించి బాగుగా తెలుసుకొనుట యొక్క విలువను వివరించుము.ఈ ప్రకారము నీవు మొదలుపెట్టినచో నీవు నీ గురించి సత్యములను తెలుసుకొందువు.దీని ద్వారా క్రీస్తుతో మరియు ఇతరులతో నీవు ఎంచుకొని సంబంధమును తెలిసికొని వాటి విలువ తెలుసుకొనెదవు.

మిమ్మును నడిపించుటకు మేము ఇక్కడ ఉపయోగించు పనిముట్టు దర్శనము.విశ్రాంతిగా ఉండుము,నీవు ఒక చక్కతో చేయబడిన గదిలో ,ఏటికి దగ్గరగా ఒక చల్లని రాత్రి పంటల యెదుట చలికాచుకొను చున్నట్లు ఉహించుము.

నీ తలుపును తట్టుచున్న శబ్ధమును విని నీవు దానిని తెరచుటకు వెళ్ళెదవు. అక్కడ లోపలికి రావలెనని ఒక వ్యక్తి వేచిచూచుచున్నాడు. నీవు తనను లోనికి ఆహ్వానించగా, నా లోని లక్షణాలను ఆ వ్యక్తి చూపుచున్నట్లు నీవు గమనించెదవు.ఆయన కూర్చుండగా మీరు మాట్లాడుట ప్రారంభించెదరు. కొద్దిసేపటి నీవు తలుపు శబ్ధమువిని మరోకరు అక్కడికి వచ్చుట గమనించెదరు ఈ ప్రకారము యేసుతో పాటు అనేకులులోనికినరాగా వారు చర్చించుట మొదలుపెట్టెదరు. ఈ దర్శానానుభవము యొక్క సృజనాత్మకమైన స్వస్థతా శక్తి ఇదే. ఒకడు తనలోని లక్షణములను కనుగొని వాటిని గూర్చి క్రీస్తు సమక్షములో చర్చించుటకు మరచిపోయిరి. వారి తప్పులను తెలుసుకొనివారు సరియైన త్రోవలో నడచుటకు యేసువారికి సహయము చేయును. ఈ కార్యమునంతా వ్రాయునట్లు విధ్యార్ధులను ప్రోత్సహించుము. వారికి 45 నిమిషాలు ఇచ్చి వీలైతే వారిని వేర్వేరుగదులలోనికి వెళ్ళి ఆలోచించుటకు వీలును కలిగించుము. ఇది ఆకస్మాత్తుగ జరుగునదని సాధనచేత సాధించగలిగినది ఇదికాదని తెలియజెప్పుము. మీ హృదయమును ఉల్లాసభరితముగా ఉండనిమ్ము.

ఈ మధ్యకాలములో, గదిలోనికి మొట్టమొదట ప్రవేశించువాడు చక్కని దుస్తులు ధరించి, తిండిబాగతిని, బాగా బొద్దుగా కనపడు ఒక పారిశ్రామికవేత్త అతడు ప్రవేశించక ముందే, నేను ముందే కూర్చొనియున్న ఇద్దరు వ్యక్తులను చూచితిని( వారు అక్కడికి ఎలా

చేరారో నాకు తెలియలేదు- వారు అక్కడ ఉన్నారని మాత్రము నాకు తెలుసు).

ఒకడు మాత్రము కుటుంబములోని వాడు ,మరొకడు ప్రార్ధనాపరుడు. కుటుంబములోనివాడు చక్కగా తినుచూ సంతృప్తికరమైన జీవితమును కలిగియున్నాడు. మరియు ప్రార్ధనాపరుడైన వ్యక్తి బలహీనముగా మరియు సన్నగా ఉన్నాడు.

పారిశ్రామికవేత్త సగము సమయము ఈ ప్రార్ధనాపరుడికియ్యమని దేవుడు నాతో పలికెను. ఆయన నా జీవితములో నేను పనిని మరియు ప్రార్ధనను సరిగా సమతౌల్యముగా చేయలేకపోవుచున్నానని నాకు తెలియజేసెను.దీనిని బట్టి దర్శనములు మన జీవితములో నిజమైన స్వస్థతను చేకూర్చెనని చెప్పవలసిన అవసరములేదు.45 నిమిషాలు దర్శనములో విధ్యార్ధులు గడిపిన తరువాత టీ కొరకు కొంతసేపు విరామము తీసుకొనుము. ఆ తరవాత తరగతిలోని విధ్యార్దులందరు కలసిఉన్న సమయములో దేవుడు వారికి బయలుపరచిన విషయాలను పంచుకొనుటకు ఇద్దరు లేక ముగ్గురిని సమయమునీయుడి. ఆరాధన మరియు ప్రార్ధనతో ముగించుము.

## సమావేశము 11 :

మీ విధ్యార్ధులతో కలసి గుండ్రముగా కూర్చుని సాయంకాలమంతా ముందువారము దేవుడు మీకు చేసిన క్రియలను ఒకరితో ఒకరు పంచుకొనుచూ గడుపుము. ఇది గొప్ప సంతోషము. మరియు ఉత్సాహబరితమైన సమయము. మీకు మరియు మీ విధ్యార్ధులకు మధ్య ఒక కుటుంబ సభ్యుల మధ్యనున్న సంబంధమును కలిగియుండవలెను. మీరు చెప్పుమాటలు మరియు మీరు చేయు క్రియలచేత అట్టి వాతావరణమును కల్పించుము.

సమయమున్నట్లయితే మీ విద్యార్దుల చుట్టూ మరోక మారు తిరిగి వారి అనుభూతులను చివరిసారిగా తెలుపు విషయములను పరీక్షించుము. ముఖ్యముగా వారి అనుదిన జీవితములో కలలు మరియు దర్శనములకు వారు ఎట్టి విలువనిచ్చెనో తెలుసుకొను సూత్రములను చెప్పమనుడి.

విరామ సమయములో మరియు తరగతి అయిపోయిన తరువాత వారు వ్రాసిన సంగతులను పరీక్షించుము.

## కలల పరిశోధన శాల :

మా విధ్యార్ధులు కోర్సుతో పాటు వారికి ఒక పరిశోధనశాల ఉండుట మంచిదని కోరిరి. దీని ద్వారా వారు ఎప్పుడు ఉపాధ్యాయుని బోధ ను వినుటకంటే కలలు మరియు దర్శనములకు

అర్థముచెప్పు నైపుణ్యమును సంపాదించుకొందురని తెలియజేసిరి. ఈ ప్రకారము చేయుట ద్వారా వారు ఈ కలలకు అర్థముచెప్పుటను ప్రారంభించినప్పటి నుండే ఖశ్చితముగా స్థాపించబడెదరు మీరును ఇట్టి విధమైన కలల పరిశోధనశాల ఉన్న కోర్సును సమర్పించ కోరుచున్నారా.

## కలలు మరియు దర్శనములపై పరిశుద్ధ గ్రంథ పరిశోధన

**1. అబ్రహాముతో దేవుని నిబంధన (ఆది.కా 15 : 1-21)**

1వ వచనము ఇది ఏలా ప్రారంభమైనది? దర్శనము ద్వారా

12వ వచనము ఇది ఎలా వృద్ధి చెందినది? కల

1-21 వచనము ఏమి జరుగుచున్నది?
అబ్రహాము మరియు దేవుడు సంభషించుకొను చున్నారు.

ఈ సందేశములోని ముఖ్యమైన విషయమేమిటి? నిబంధన స్థాపించబడినది.

---

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించ బడినదా లేక రెండునా? మాట వలన

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన

సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్థానములు ఉన్నవా ?

ఈ కల కేవలము అబ్రహాము జీవితములో ఒక పునాది వంటి అనుభవము మాత్రమే కాదు కాని ఇది పాత నిబంధన అంతటిని స్థాపించుచున్నవి.కలల ద్వారా ఒకడు దేవునితో సంభాషించవచ్చుని ఈ కల నిరూపించుచున్నది.

## 2.అభిమెలెకునకు అబ్రహాముచేసిన ద్రోహము( ఆది.కా 20 : 1-18 )

3 వచనము కలలో అభిమెలెకుతో ఎవరు మాటలాడెను ? దేవుడు

4-7 వచనము ఏమి జరుగుచున్నది ? మాటవలన

8-9 వచనము కల జవాబు ఎమిటి ? కలలో చెప్పిన విధముగ అభిమెలెకు పనిచేయును

17-18 వచనము దీని పర్యావసానమేమిటి ? అందరు స్వస్థ పర్చబడిరి

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్థానములు ఉన్నవా ?

దేవుడు మనుష్యుడితో కల ద్వారా మాటలాడి రబోవు విపత్తును గూర్చి హెచ్చరించెను.మనుష్యుడు అ హెచ్చరిక ప్రకారము పని చేసి అనేకులను విపత్తు నుండి కాపాడెను.

## 3. యకోబు యొక్క నిబంధన కల ( ఆది.కా 28:10-22 )

12 వచనము ఉపయోగించబడిన చిహ్నములేవి ?
ఒక నిచ్చెన దానిపై దేవ దూతలు ఎక్కుచు దిగుచూ ఉండిరి.

13-15వచనము ఈ సందేశములోని ముఖ్యమైన విషయమేమిటి ? రెండు

16-22 వచనము ఈ కలకు యాకోబు జవాబేమిటి ?
యకోబు వినయముతో జావాబు చెప్పెను.తాను ఒక గుర్తును అక్కడ ఉంచి అ స్థలమునకు పేరు పెట్టెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన

సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

కలలో సాధరణమైన మాటలు మరియు చిహ్నాములు ఉండెను.దేవుడు కలల ద్వారా మాటలాడును.మరలా ఇది కలలు పోషించు ప్రాముఖ్య మైన పాత్రను చూపించును.

## 4. మేకలను గురించి యాకోబుకు వచ్చిన కల ( ఆది.కా 31 : 10-29 )

10 వచనము యాకోబు క్రియలను గుర్తించుము ?
తన కన్నులెత్తి చూచి తానొక కలను కనెను.

10-16వచనము ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా ? మాట వలన

17 వచనము యాకోబు జవాబు ఏమిటి ? అ కల ప్రకారము క్రియ చేసెను.

24 వచనము ఏమి జరుగుచున్నది ?
యకోబునకు ఆపద తలపెట్టవద్దని దేవుడు లాబానును హెచ్చరించు చున్నాడు.

27 వచనము లాబాను జవాబు ఏమిటి ?
అతడు కలలో దేవుడు చేసిన హెచ్చరికకు లోబడెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

మనము మన కన్నుల నెత్తి కలలను చూడవలెను.మన కలల ప్రకారము పని చేయవలెను.కలల ద్వారా దేవుడు మనకు కీడు తలపెట్టవద్దని మన శత్రువులను హెచ్చరించగలడు.దేవుడు తన చిత్తము నెరవేరునట్లు ఒకదానితో మరొక దానికి సంబంధము గల కలలను ఇద్దరు వ్యక్తులకు ఒకే సమయములో అనుగ్రహించును.

## 5. యోసేపుకు చిన్నతనములో వచ్చిన కల ( ఆది.కా 37:1-11 )

6 వచనము యోసేపు తన కలను పంచుకొనుటకు జాగ్రత్త చూపలేదని నీవు విశ్వసించుచున్నావా ? అవును, నేను విశ్వసించుచున్నాను.

7-9 వచనము యోసేపు కలలో క్రింద చెప్పబడినవి ఏ విషయమును సూచించు చున్నది ?

| | |
|---|---|
| యోసేపు పన | యోసేపు |
| తన సహోదరుల పనలు | సహోదరులు |
| సూర్యుడు | తండ్రి |
| చంద్రుడు | తల్లి |
| సాష్టాంగ పడుట | నమస్కరించుట |
| పదకొండు నక్షత్రములు | 11 సహోదరులు |

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? చిహ్నముల వలన

8,10,11 వ చనముల జవాబు ఏమిటి? సహోదరుల వద్ద నుండి అసూయ మరియు ద్వేషములు వచ్చును. అయినను తన తండ్రి ఈ మాటలను తన మనస్సులో పెట్టుకొనెను.

ఇక్కడ ఇవ్వబడిన వ్యతిరేకమైన జవాబు యోసేపు తన కలలు వివరించుటకు జాగ్రత్తను చూపలేదని తెలియజెప్పుచున్నది. ఆది.కా 42ః 6-9 ఈ వివరణ యొక్క ఖశ్చితమైన అర్థమును గమనించుము? అనేక సంవత్సరముల తరువాత నిజముగానే తన సహోదరులు తనకు నమస్కరించిరి.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్థానములు ఉన్నవా?

దేవుడు చిహ్నములు మరియు మాటల సహాయముతో అనేక మారులు కలల ద్వారా మాటలాడెను.కలలను పంచుకొనేటప్పుడు వివేచన కలిగియుండవలెను.కలలు నెరవేర్చబడులకు అనేక సంవత్సరములు పట్టవచ్చును.

---

## 6. పానదాయకుడు మరియు భక్ష్యకారుడికి వచ్చిన కలలు(ఆది.కా 40 :1-23 )

8 వచనము సమస్య/సహాయము ఏమిటి?దీనికి అర్థము చెప్పగలవాడొకడు ఉండవచ్చును.

పరిష్కారమేమిటి? దేవుడు కలలకు అర్థము చెప్పగలడు.

9-19 వచనములు ఈ కలలో క్రింద చెప్పబడిన విషయములు ఏమి సూచించుచున్నవో వ్రాయుము?

మూడు కొమ్మలు మూడు రోజులు

ఫరో చేతిలో ఆ పాత్రను ఉంచుట పానాదాయకుడు మరల తన పనిలో చేరుట

మూడు గంపలు మూడు రోజులు

తలపైనున్న గంపలోని వాటిని పక్షులు భుజించుట భక్షకారుడు ఒక చెట్టుకు వ్రేలాడదీయబడువు మరియు పక్షులు తన మాంసమును తినును.

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? రెండు

20,21 వచనము దీని పర్యవసానమేమిటి? యోసేపు చెప్పినదంతయు జరిగెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

ఈ కలలు త్వరగా రాబోవు భవిష్యత్తును గూర్చి మాట్లాడుచున్నవి.దీని భావము చెప్పుట కేవలము దేవునికే సాధ్యము.మూడు అన్న మాట తప్ప మిగిలినవన్ని చిహ్నముల ద్వారానే చూపబడినవి.తరచూ కలలో చూపబడిన సంఖ్య వాస్తవముగా లోకరీతిగా మనము లెక్కించు సంఖ్యయై యుండును.

## 7. ఫరోకు వచ్చిన కల ( ఆది.కా 41:1-49 )

8 వచనము రెండు సమస్యలను గమనించుము?
ఫరోకు ఒక కల వచ్చెను మరియు దాని భావమును ఎవరు వివరించలేక పోయినందున తన ఆత్మ ఆందోళన చెందెను.

16 వచనము ఈ కలకు ఎవరు అర్థము చెప్పుచున్నారు? దేవుడు

25 వచనము ఈ కల దేని గురించి చెప్పుచున్నది?
దేవుడు చేయబోవు పనులను తెలియజేయును.

26-32 వచనము ఈ కలలో క్రింద చెప్పబడిన విషయములు ఏమి సూచించుచున్నవి :

| | |
|---|---|
| ఏడు | ఏడు సంవత్సరములు |
| మంచి ఆవులు మరియు మంచి చెవులు | సమృద్ధికరమైన సంవత్సరములు |
| చిక్కిన ఆవులు మరియు చిక్కిన చెవులు | కరువు కలుగు సంవత్సరములు |
| కల మాటి మాటికి వచ్చుట | ఈ సంగతి దేవునిచే రుజువు పర్చబడెను మరియు దేవుడు దానిని త్వరగా జరిగించును. |

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? చిహ్నముల వలన

33,36 వచనము యోసేపు ఏ క్రియ చేయవలెనని చెప్పెను? ఫరో తన పంటలో ఐదవ వంతు దాచి భద్రపరచవలెను.

37,49 వచనము వానికి ఫరో జవాబు ఏమిటి? తాను యోసేపును పాలించువాడి ఉన్నత స్థానములోనికి చేర్చెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

ఆ కలను మాటి మాటికి చూపించుట ద్వారా దేవుడు ఆ పని యొక్క తీవ్రతను తెలియజెప్పెను.దేవుని జ్ఞానము చేత నింపబడిన నీతిమంతుడు ఉన్నత స్థానమునకు చేర్చబడినని ఈ కల చూపించుచున్నది.కలలో చెప్పబడినవి మనము పాటించవలెను అని దీని భావము.

## 8. ఐగుప్తునకు వెళ్ళవలెనని ఇశ్రాయేలును ప్రోత్సహించబడుట ( ఆది.కా 46:1-7)

2 వచనము కల మరోక రకముగా ఎల పిలువబడును ? రాత్రి దర్శనము

3 వచనము కల యొక్క ఉపదేశమేమిటి ? ఇశ్రాయేలీయుల భయము తొలగించుట

2-4 వచనము ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా ? మాట వలన

5-7 వచనము ఇశ్రాయేలు జవాబు ఏమిటి ? వారు ఐగుప్తునకు వెళ్ళిరి.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

ఒక కలను రాత్రి దర్శనము అను కూడా పిలువ వచ్చును.మన భయమును స్వస్థపరచుటకు దేవుడు దర్శనములను ఇచ్చును.కలలో చెప్పబడిన ప్రకారము మనము పని చేయవలెను.

## 9.కలలను గురించి దేవుడు చేసిన ప్రకటన ( సంఖ్య.కా 12:6-8)

6 వచనము దేవుడు తనకు తాను తన ప్రవక్తకు ఏలా కనపర్చుకుంటాడు ? దేవుడు తనకు ఒక దర్శనము నిచ్చును లేక తనతో దర్శనము ద్వారా మాటాలాడును.

7-8 వచనము మోషే తో దేవుడెలా మాట్లాడెను ? ముఖ ముఖిగా

దేవుడు క్రైస్తవులతో కూడా ఈ మూడు మార్గాలలోనే మాట్లాడునని తలంచుచున్నారా ?

అవును

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

తన ప్రవక్తలతో కలలు మరియు దర్శనముల ద్వారా మాటలాడవలెనని దేవుడు ఉద్దేశించియున్నాడు.కొందరితో ఆయన తన రూపమును మరుగ చేయక ముఖ ముఖిగా మాటలాడెను.

## 10. బిలాము యొక్క ప్రవచనము (సంఖ్యా.కా 24 :1-25 )

3 వచనము బిలాము ఎలా వర్ణించబడ్డాడు ?

కన్నులు తెరచి యుండి , వినగలవాడను,సర్వశక్తినిదర్శనమును పొందగలవాడు.

"కన్నులు తెరువబడిన వ్యక్తి" అనగా నాకు ఏమి అర్ధమైనది ? అట్టి వాడు దర్శనములను చూచుట నేర్చుకో మరియు ఆత్మ లోకములోనికి చూడగలిగినవాడనై యున్నాడు.

ఈ సామర్ధ్యమును మనలో పెంపొందించగలమా ?

నేను ఆ ప్రకారము విశ్వసించుచున్నాను . ఆత్మసంబంధమైన వరములను ఆ సక్తితో అపేక్షించి,విశేషముగా ప్రవచనములను అపేక్షించుమని పరిశుద్ధ గ్రంధము చెప్పుచున్నది (1 కొరింథి 14 :1).

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

మన చూపు చూచి చూడనట్లుగా మనము మన కన్నులను తెరచియుంచవలెను.మనము చుచువారి వాలె ఉండటం నేర్చుకోవాలి.

## 11. కలలకు తీర్పు చెప్పు న్యాయము ( ద్వితీ 13:11-5 )

1,2 వచనము మీరు వినకూడని లేక వెంబడించకూడని కలలు కనువారి యొక్క లక్షణములను వ్రాయుము?

నీవు ఎరుగని యితర దేవతలను అనుసరించి పూజింతము రమ్ము" అని చెప్పునట్టి సూచక క్రియనైనను మహత్కార్యమునైనను ఆయన చూపుము.

3 వచనము ఈ పరిస్థితి ద్వారా దేవుడు ఏమి చేయుచున్నాడు?దీనికి నీ సమాధాన మేమిటి?

నీ పూర్ణ హృదయముతో ఆత్మతోను నీ దేవుడైన యెహోవాను ప్రేమించుచున్నవో లేదో అని తెలుసుకొనుటకు శోధించుచున్నాడు.

5 వచనము అట్టి వారికి ఏమి జరుగునని న్యాయము చెప్పుచున్నది? తాను మరణమును విధించవలెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

పరిశుద్ధ గ్రంధసహాయముతో కలలకు న్యాయము తీర్చవలెను.

## 12. గిద్యోనును ప్రోత్సహించిన కల (న్యాయాధిపతులు 7:9-18 )

9 వచనము దేవుడు ఏమి చేయుచున్నాడు? తన కలను వినుటకు గిద్యోనును సిద్ధపరచుచున్నాడు.

13,14 వచనము ఈ క్రింది విషయములో ఏమి సూచించుచున్నవో వ్రాయుముః

రొట్టెముక్క గిద్యోను ఖడ్గము

ఇరుక్కోవటం పడగొట్టుట

గుడారము నేలపై పరువబడుట గుడారములు నాశనమాయెను

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? రెండు

15 వచనము గిద్యోను సమాధానమేమిటి?

ఆయన యెహోవాకు నమస్కరించి యుద్ధమునకు వెళ్ళెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దేవుడు కలల విషయములను సరిగా వినుటకు ఉపయోగించును.కలలను దుష్టమైనవిగా అనిపించినను దేవుడు వాటి ద్వారా మాటలాడును.ఒకే కలలో దేవుడు చిహ్నములను మరియు మాటలను అనుగ్రహించును.మనము కలలు చెప్పుచున్నట్లుగా క్రియలు చేయవలెను.

## 13. సౌలు దేవుని విచారించుట( సమూయేలు 28:6 )

6 వచనము ఆయన వద్దకు వచ్చిన వారికి దేవుడు ఏ మూడు మార్గములలో సమాధానము చెప్పును?

స్వప్నముల ద్వారానైనను,ఊరిద్వారానైనను,ప్రవక్తలద్వారానైనను సెలవియ్యను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దేవుడు మనతో మాటలాడు మార్గములలో కలలు ఒక ప్రాముఖ్యమైన మార్గము.

## 14. సొలొమోనుకు వచ్చిన కల (రాజులు 3:5-28)

5 వచనము ఏమి జరుగుచున్నది?
యెహోవా రాత్రివేళ ప్రత్యక్షమై "నేను నీకు దేని నిచ్చుట నీకిష్టమో దాని నడుగుము"

6-9 వచనము ఏమి జరుగుచున్నది?
స్వప్నములో సొలోమోను దేవునితో మాటాలాడు చున్నాడు.

9 వచనము సొలొమోను చేసిన విన్నపమేమి?
"మంచి చెడ్డలు వివేచించి జనులకు న్యాయమును తీర్చునట్లు వివేకము గల హృదయము".

10-14 వచనము దానియందు విషయములను గమనించుము
దేవుని అనుకూలమైన సమాధానము.

6-14 వచనము ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? మాటల ద్వారా

15 వచనము సొలొమోనుకు వచ్చిన కలకు సమాధానమేమి?
విధేయత , ఆరాధన మరియు విందు.

16-28 వచనము "న్యాయము చేయుటకు దేవుడు సొలొమోనుకు దయచేసిన కలను వివరించుము."
జనులను గురించి వివేకముతో పరిష్కారము ఆలోచించినందున గొప్పవడాయెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

కలల ద్వారా దేవుడు వరములను కూడా అనుగ్రహించును.

## 15. ఎలీషా రాత్రిజామున ఒక దర్శనమును పొందెను (యోబు 4:12-21)

12-15 వచనము ఏమి జరుగుచున్నది?
ఎలీఫజుతో మాటలాడుటకు ఒక ఆత్మ సిద్ధపడుచున్నది.

16వచనము ఎలీషాజు ఏమిచేసెవాడు?
దాని రూపమును చూచుటకు ఎలీఫజు కదలక వేచిచూచుచున్నాడు.

16వచనము దీని పరియావసానముగా ఏమి జరిగెను?
మెల్లనైన ఒక కంఠస్వరము వినబడెను.

17-21 వచనము ఏమి జరుగుచున్నది?
ఆత్మ మాటలాడుచున్నది.

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? మాటలు

ఇది దెయ్యమా లేక పరిశుద్ధాత్మ? నీవెలా చెప్పగలవు?

దయ్యము,ఎందుకంటే దాని స్వరము నిందారోపణ చేయుచున్నది.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

ప్రవచనమును వినుటకు ఒకడు తన నిద్రలో నెమ్మదిగా ఉండి మెల్లని స్వరమును వినవచ్చును తాను విన్న దానిని జాగ్రత్తగా పరీక్షించవలెను.ఎలీఫజు మాటలకు దేవుని కోపము యుండెను.(యోబు 42 :7)

## 16. కలలను గూర్చి ఎలీహు ప్రకటన (యోబు 33:14-18)

14,15 వచనము దేవుడు మనుష్యులతో ఏమి మాటలాడును?

| | |
|---|---|
| | కలలు , రాత్రి కలుగు స్వప్నముల ద్వారా |
| 14 వచనము | ఆయన ఎంత తరచూ మాటలాడెను? |
| | ఒక మారు లేక రెండు మారులు |
| 14 వచనము | మనష్యులు దానిని గుర్తించుచున్నారా? |
| | లేదు |
| 16 వచనము | దేవుడు ఏమి చేయును? |
| | వారి చేవులను తెరచి వేసి,వారి కొరకు ఉపదేశము సిద్ధపరచును. |
| 17,18 వచనము | దీని ఉపదేశమేమిటి? |
| | నరులు గర్విష్టులు కాకుండచేయునట్లు , తాము తలంచిన కార్యము వారు మానుకొనచేయునట్లు గోతికి పోకుండ వారిని కాపాడునట్లు కత్తి వలన నశింపకుండ వారి ప్రాణమును తంప్పించుటకు. |

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

మన హృదయపు చేవులను దేవుడు రాత్రి వేళ తెరచినట్లుగా చేయును మరియు మనము జాగ్రత్తపడునట్లు మనతో మాటలాడును.మన కలలను వినుటకు మనము నిశ్చయత కలిగి యుండవలెను.

## 17.దర్శనమును గురించి సొలొమోను సామెత (సామెతలు 29:18)

| | |
|---|---|
| 18 వచనము | ఈ వచనమును వ్రాయుము |
| | దర్శనము (ప్రవచనము) లేని చోట ప్రజలందరు తప్పిపోయెదరు. |

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

ఒక నాయకునికి కలుగు కలలు మరియు దర్శనములు తన గుంపులోని వారిని దేవుని చిత్తనుసారముగా మార్గములలో నడుపుటకు సహాయము చేయును.

## 18. యెషయాకు వచ్చిన దర్శనము(యెషయా 1:1,2:1,6:1,13:1, 21:2)

యెషయా యొక్క ప్రవచనములు దర్శనముల ద్వారా ఎలా ప్రవహించుచున్నవో గమనించుము.

1:1 యెషయా యొక్క దర్శనము

2:1 యూదాను గూర్చిన యెషయా చూచిన మాట

6:1 'రాజైన ఉజ్జీయా మృతినొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనము మందు ..."

13:1 "యెషయాకు బబులోను గూర్చి ప్రత్యక్షమైన దేవోక్తి"

21: 2 "కఠినమైన వాటిని చూపుచున్న దర్శనము"

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

యెషయా జీవితములో మనము చూచినట్లుగా కలలు మరియు దర్శనములో అంతరంగమందున్న అనుభూతి.ప్రవచనములు దర్శనముల ద్వారా పుట్టును.

## 19. యిర్మీయాకు కలిగిన దర్శనము(యిర్మీయా 1:11-19)

యిర్మీయా మరియు యెషయా గ్రంథములన్నింటిలోను అనేక కలలకు అర్థముమచెప్పబడెను, మనమిప్పుడు వీటిలో రెండింటిని పరీక్షించెదము యెషయా వలెనే యిర్మీయా ప్రవచనములు కూడా దర్శనముల ద్వారా ప్రవహించెను.

ఉదా : యిర్మీయా 1:11 వ్రాయుము

"మరియు యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై "యిర్మీయా నాకేమి కనబడుచున్నవని సెలవిచ్చెను"

క్రింది చిహ్నములకు అర్థము ఎలా వివరించబడినది?

11,12 వచనము బాదాము చెట్టు చువ్వ
బాగుగా కనిపెట్టుట.మరియు చెప్పిన వాక్యమును నెరవేర్చుటకు దేవుడు తొందరపడుచున్నాడని తెలియజేయుచున్నది.

13,14 వచనము ఉత్తర దిక్కున నున్న మసలుచున్న బాన
ఉత్తర దిక్కునుండికీడు బయలుదేరి యీ దేశనివాసులందరి మీదికి వచ్చును.

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించ బడినదా లేక రెండునా? రెండు

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

ప్రవచనము యొక్క వార్త దర్శనము ద్వారా స్వీకరించబడెను.దర్శనములోనివి చిహ్నముల రూపములో ఉండునెమో కాని దేవుడు వాటికి అర్థము వివరించును.

---

## 20. అబద్ధముగా కలలు కనువారు (యిర్మీయా 23:25-40)

25,26 వచనము ఇక్కడ మీరు ఎటువంటి వారిని చూచుచున్నారు?
అబద్ధములు

27 వచనము ఇట్టి విధమైన అబద్ధములాడు వారు దేని కొరకు చూచుచున్నారు?
కలల చేత దేవుని జనుల తన నామమునుమరచునట్లు చేయుట.

32 వచనము ఇట్టి అబద్ధ ప్రవచనములు చెప్పువారిని దేవుడు ఏ విధముగా దృష్టించు చున్నారు?
దేవుడు తన ప్రజలను దారి తొలగించువారికి విరోధియై ఉన్నారు.

40 వచనము దీని పర్యాయసానమేమి?]
వారు నిత్యాపవాదమును మరియు నిత్యావమానమును పొందెదరు.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

ప్రతి సత్యమునకు రుజువు కలదు.ఈ సూత్రము కలలకు మరియు కలలు కను వారికిని వర్తించును.

---

## 21.అబద్ధముగా కలలుకనువారిని గురించి మరికొన్ని సంగతులు (యిర్మీయా 27:9-11)

| | |
|---|---|
| 9 వచనము | మీరు ఏమి చెప్పుచున్నారు?<br>వారు బబులోను రాజును పూజింపరాదని |
| 11 వచనము | దీనిలోని సత్యమేమిటి?<br>వారు బబులోను రాజును పూజింపవలెను. |
| 9 వచనము | వారిని గూర్చి వారు ఏమని సమాధానము చెప్పుచున్నారు?<br>(యిర్మీయా 29:8,9)<br>వారు వారి మాటలను ఆలకించరాదు. |

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

మనము అబద్ధముల చేత కలలను సృష్టించువారి మాటలను ఆలకించవలదు.

---

## 22. యెహెజ్కేలుకు కలిగిన దర్శనము (యెహెజ్కేలు 1:1,3; 8:1-18)

యెషయా మరియు యిర్మీయా వలె యెహెజ్కేలు ప్రవచనములు కూడా దర్శనముల నుండి ప్రవహించెను.

ఉదాహరణకు యెహెజ్కేలు 1:1 మరియు 1:3 ఈ విధముగా చెప్పబడుట గమనించుము.

ఆకాశము తెరుబడగా దేవుని గూర్చిన దర్శనము నాకు కనబడెను...యెహోవా వాక్కు యెహెజ్కేలునకు ప్రత్యక్షముగా...

8 :1-18ని కూడా ఈ ప్రకారమే వ్రాయుము
అంతట నేను చూడగా....నేను దేవుని దర్శనములను చూచుచుండగా ....ఇది చూచితివా...చూడుము...నేను చూచితిని.

కావున , కలల అర్థమును చెప్పుటకు ప్రయత్నించువారు (యెహెజ్కేలు పత్రికను పరీక్షించుట మంచిది.అయితే ప్రస్తుతము మన దృష్టి రాత్రిజాములోని కలపై కేంద్రికరించబడి ఉన్నందున , ఈ సమయములో మనకు యెహెజ్కేలును చదువుము.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?
దేవుడు తన ప్రవక్తలకు ప్రత్యక్షపరచినవన్నీ ,ప్రవక్తలు తన ప్రజలకు ప్రవచించెదరు (యెహెజ్కేలు 11: 25)

---

## 23.కలను అర్థము చేసికొనుటకు దానియేలు కన్న సామర్థ్యము (దానియేలు 1:14)

17 వచనము దానియేలుకున్న **సా**మర్థ్యములను వ్రాయుము.

దేవుడు అతనికి జ్ఞానమును సకల శాస్త్ర ప్రవీణతయు వివేచనయు అను గ్రహించెను. మరియు సకల విధములగు దర్శనములను స్వప్న భావములను గ్రహించు తెలివినిచ్చెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

కలలకు అర్థము చెప్పుటకు జ్ఞానపూర్ణులకు వరము వంటిది.

---

## 24.నెబుకద్నెజరు మరచిపోయిన కల(దానియేలు 2:1-49)

1 తన కల మూలముగా నెబుకద్నెజరుకు కలిగిన అనుభావములో ఏమిటి ?

ఆయన మనస్సు కలత పడగా ఆయనకు నిద్రపట్టకుండెను.

3 వచనము ఇంకా ఎటువంటి అనుభూతిని ఆయన పొందెను?

ఆ కల భావము తెలుసుకొనవలెనని ఆయన మనోవ్యాకుల మొందియుండెను.

16.దానియేలు ఏమి చేసేవాడు?

తాను రాజుకు వచ్చిన కలయొక్క అర్ధమును చెప్పుటకు తనకు కొంత సమయము కావలెనని రాజును కోరెను.

17,18 దానియేలు ఇంకా ఏమి చేసెవాడు?

దేవుని యొద్ద నుండి దయను కోరమని తన స్నేహితులను చెప్పెను.

19వ ఏమి జరిగెను?

అంతట రాత్రి యందు దర్శనము చేత అ మర్మము దానియేలునకు బయలుపరచబడెను.

ఒక దానితో మరొక దానికి సంబంధము కలిగియున్న రాత్రి మరియు దర్శనము అన్న పదములను,గమనించుము.దర్శనములు మరియు కలలకు గల సంబంధమును హెబాలు ఎలా దృష్టించిరి? అవి రెండు ఒక్కటే

19-23వ దేవుడు ఇచ్చిన ప్రవచనమునకు దానియేలు మొదట మారు ఏ జవాబు చెప్పెను? ఆరాధన

24వచనము దానియేలు చెప్పిన రెండవ జవాబు ఏది?

దాని ప్రకారము చేయుట

28వచనము దానియేలు చెప్పిన మూడవ జవాబు ఏది?

దేవునికి మహిమ చెల్లించుట.

28వచనము కలలు మరియు దర్శనముల యొక్క సంబంధమును చెప్పుచున్న హెబ్రీ వాక్యమును వ్రాయుము.

తాము పడక మీద పరుండగా తమ మనస్సులో కలిగిన స్వప్నదర్శనములు.

29వచనము రాజైన నెబుకద్నెజరు యొక్క కలకు మూలమెవరు?

దేవుడు

ఈ కల దేని గురించి చెప్పబడెను

భవిష్యత్తులో జరగబోవుదాని గూర్చిన ప్రకటన

30వచనము గమనిక : నెబుకద్నెజరు కల ' తన హృదయము యొక్క తలంపులని చెప్పబడెను.' కలలు మన హృదయము చేయు తలంపులను చూపించుచున్నవి.

31-45వచనము ఈ క్రింది విషయములు ఏమి సూచించు చున్నవో వ్రాయుము.

| | |
|---|---|
| ప్రతిమ | నాలుగు రాజ్యములు |
| మెలిమ బంగారముతో చేయబడిన శిరస్సు | రాజైన నెబుకద్నేజరువెండితో చేయబడిన |
| రొమ్ము మరియు భు జములు | తక్కువైన రాజ్యము - మాదీయులు - పారసీకులు |
| ఇత్తడితో చేయబడిన ఉదరము మరియు తోడలు | మూడవ రాజ్యము - గ్రీకు |
| ఇనుముతో చేయబడిన పాదములు | నాలుగవ రాజ్యము - రోమా |
| పాదములలో ఒక భాగము ఇనుము మరియు కొంత భాగము మట్టితో చేయబడియుండుట | బేధములు(కొంత బలముగాను కొంత మట్టివలెను ఉండెను) |
| చేతి సహాయము లేక తీయబడిన ఒక రాయి | దేవుడు రాజ్యమును స్థాపించబోవుచున్నాడు |
| ప్రతిమను విరుగగొట్టిన రాయి | తన రాజ్యమును పగుల గొట్టి నిర్మూలము చేయును .ఆ రాయి సర్వభూతలమంత మహా పర్వతమాయెను. |

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా

సూచించబడినదా లేక రెండునా?

"నిర్మూలము చేయును"అను మాట తప్ప తక్కిన వన్నీ చిహ్నములు.

46-48 వచనము అర్థము చెప్పబడిన కల యొక్క మూడు పర్యావసానములను వ్రాయుము.

అ.రాజు దానియేలుకు నమస్కరించెను.

ఆ.రాజు దానియేలు దేవుడిని నమస్కరించెను.

ఇ.రాజు దానియేలునకు వంతు పలికెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దేవుడు వివరించబడిన కలల ద్వారా దుష్టులైన రాజులతో మాటలాడగలడు.సిద్ధపాటు కలిగిన అందుబాటులో కలలకు అర్థము చెప్పగల క్రైస్తవులను ద్వుడు ఉపయోగించుకొనును.ఈ అనుభవముస జ్ఞానుల జీవితమును కాపాడెను.కలలకు వివరణ చెప్పిన వారు ఉన్నతముగా గౌరవించబడెదరు.వందల సంవత్సరములకు ముందే జరగబోవు సంగతిని కలలు చెప్పగలవు.

## 25.ఒక గొప్ప మహా వృక్షమును గురించి నెబుకద్నెజరుకు కలిగిన దర్శనము (దానియేలు 4 :4-37)

4 వచనము ఈ కల ఎవరికి అనుగ్రహించబడెను? రాజైన నెబుద్నెజరు

5 వచనము ఈ కల మరో విధముగా ఏమని పిలువబడెను?

మనస్సున పుట్టు తలంపులు తెలియజేసెను.

ఈ కల నెబుకద్నెజరుపై ఎటువంటి ప్రభావమును చూపెను?

<u>మనస్సు యొక్క దర్శనము</u>

6 వచనము ఈ కలకు సమాధనముగా నెబుకద్నెజరు ఎటువంటి చర్య తీసుకొనెను? <u>ఆ కల భావము చెప్పుటకు బబులోను జ్ఞానులనందరిని పిలిపించెను.</u>

8 వచనము దానియేలు ఏ విధముగా వర్ణించబడెను? <u>పరిశుద్ధాత్మ దేవతల ఆత్మ అతనియందుండెను.</u>

10 వచనము 'నేను చూచు చుండగా ' అన్న వాక్యము ఏమి చూచించు చున్నది? <u>మొదట తాను తన పడక మీద పరుండియుండెను తరువాత దర్శనము కలుగగా చూడసాగెను.</u>

13 వచనములో నీవు కనుగొన్న సత్యములను వ్రాయుము
<u>తన మనస్సునకు కలిగిన దర్శనములను చూచు చుండెను,జాగారూకుడగు ఒక పరిశుద్ధుడు ఆకాశము నుండి దిగి వచ్చి బిగ్గరగా ప్రకటించుట గమనించెను.కావున దేవ దూతలు దిగి వచ్చుటయు వారు మాటలాడుటయు గమనించెను.</u>

ఈ క్రింది చిహ్నములకు చెప్పబడిన అర్ధములను వ్రాయుము:

| | | |
|---|---|---|
| 22 వచనము | చెట్టు | రాజైన నెబుకద్నెజరు |
| 23 వచనము | <u>పరలోకము నుండి దిగివచ్చిన ఒక జాగరూడు</u> | ఆత్యున్నతుని ఆజ్ఞ |
| 25 వచనము | ఏడు కాలములు | <u>ఏడు సంవత్సరములు</u> |
| 26 వచనము | చెట్టు యొక్క మొద్దుని ఉండనిచ్చుట | <u>నీ రాజ్యము నీకు నిశ్చయింపబడును</u> |
| 25 వచనము | గడ్డి తినుట | <u>గడ్డి మేయుట</u> |

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? రెండు

16,34 వచనము ఏడు కాలములు గడచు వరకు వాని కున్న మానవ మనస్సునకు బదులుగా పశువు మనస్సు వానికి కలుగును.
మానవ మనస్సునకు బదులుగా పశువు మనస్సు వానికి కలుగును.

26 వచనము దేవుడు నెబుకద్నెజరు ఏమి తెలుసుకొనవలెనని ప్రయత్నించుచున్నాడు
పరలోకమే రాజ్యము చేయును.

27 వచనము ఏమి జరుగుచున్నదో వివరించుట

రాబోవు విపత్తు తనను నాశనము చేయకుండునట్లు దానియేలు రాజును తన మనస్సు మార్చుకొనమని చెప్పుచున్నాడు.

29 వచనము ఎంత సమయము గతించెను ?

12 నెలలు

30 వచనము నెబుకద్నెజరు దానియేలు మాటలు ఆలకించెనా?

లేదు

31-33 వచనము ఏమి జరిగెను ?

తనకు శాపము వచ్చెను.

34-35 వచనము చివరికి,నెబుకద్నెజరు తగ్గింపునేర్చుకొనెను?

అవును

36 వచనము ఆ కల నెరవేర్పును గమనించుము.

37 వచనము ఈ వచనమును వ్రాయుము

"ఈలాగు నెబుకద్నెజరు నేను పరలోకపు రాజు యొక్క కార్యములన్నియు సత్యములును ఆయన మార్గములు న్యాయములునై యున్నవనియు,గర్వముతో నటించు వారిని అయన అణపశక్తుడనియు,ఆయనను స్తుతించుచు కొనియాడుచు ఘనపరచుచు న్నాను."

ఈ కల దాని పనిని సంపూర్తి చేసెను
మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

దేవుడు దుష్ట రాజులతో మాటలాడగలడు మరియు మాటలాడును.దేవుని దర్శనము మనస్సులోని తలంపువలె అనుగ్రహించబడెను.తన కలలోని హెచ్చరిక ప్రకారము నడుచుకొనినట్లుయితే రాబోవు అపదను ఒకడు తప్పించుకోగలడు.అట్లుచేయనిచో నశనము వాడిపైకి వచ్చును.

---

## 26. నాలుగు జీవులను గూర్చి,దానియేలుకు కలిగిన దర్శనము (దానియేలు 7:1- 28)

1 వచనము ఈ కలను ఏవరు స్వీకరించు చున్నారు ?

దానియేలు

ఈ కల మరో విధముగా ఏలా పిలువబడుచున్నది ?
తన తలలోని దర్శనములు

ఈ కల మొట్ట మొదట దానియేలు ఏమి చేసెను ?
తాను ఒక సారాంశము వలె దానిని వ్రాసెను.

2,6,9,13 వచనము దానియేలు రాత్రి తన దర్శనములో ఏమి చేయుచుండెను?

చూచుచుండెను

15,16వచనము అ. కలకు దానియేలు ఎలా సమాధానము చెప్పెను.

ఆ. కలవరపడెను

ఇ. తన కలలో కనిపించిన వాడిని దానియేలు సమీపించి దాని భావము అడిగెను

16,17 వచనము ఈ కలకు ఎవరు అర్థము చేప్పెను?

కల యొక్క భావము చెప్పినవాడు.

ఈ క్రింది చిహ్నములకు చెప్పబడిన అర్థమును వ్రాయుము :

17 వచనము నాలుగు జీవులు నలుగురు రాజులు

14,18వచనము ప్రభుత్వమును,మహిమయు, ఆధిపత్యమును మనుష్య కుమారునికి ఇయ్యబడెను.
సర్వోన్నతుని పరిశుద్ధులు రాజ్యాధికారము నొందెదరు.

23 వచనము నాలుగవ జీవి సమస్తమును అణగద్రొక్కి పగులగొట్టించు లోకమంతయు భక్షించును. నాశనము చేయు రాజు

24 వచనము పది కొమ్ములు. 10 రాజులు

8,24 వచనము పది కొమ్ములలో నుండి ఒక చిన్న కొమ్ము లేచుట.

ముందు రాజు ముగ్గురు రాజులను పడద్రోయును.

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? రెండు

యుద్ధము తరువాత రాజు ఆధిపత్యము తీసివేయబడి యుగసమాప్తి వరకు పరిశుద్ధులకు ఇయ్యబడుట.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్థానములు ఉన్నవా?

పరలోకము నుండి వచ్చు జాగరుకులను మనము కలలో చూచెదము.తమ కలిగిన కలలను వ్రాయవలెను.కలలో చూచిన వ్యక్తిని దాని భావమును తెలియపర్చమని కోరవచ్చును.ఒక సందేశమును పంచుటకు కలలు అనుగ్రహించబడును.కలలలో చిహ్నములు మరియు మాటలు కలిసియుండ వచ్చును.

## 27. పొట్టేలు మరియు మేకపోతును గూర్చి దానియేలుకు కలిగిన దర్శనము (దానియేలు 8:1-22)

1 వచనము — దానియేలు 7 :1 లో వ్రాయబడిన మునుపటి కల కన్నా ఎంత కాలము పూర్వము ఈ దర్శనము అనుగ్రహించబడెను.? 2 సంవత్సరములు

2 వచనము — "నేను దర్శనమును చూచుచుంటిని" అని మాటి మాటికి చెప్పుటకును గమనించుము.

19 వచనము — ఈ కల ఏ సమయమునకు చెందినది? అంత్యకాలమును వివరించుచున్నది.

క్రింది చిహ్నములకు అర్ధము చెప్పుము.

20 వచనము — రెండు కొమ్ములు గల పొట్టెలు — మాదీయులు మరియు పారశీకుల రాజులు

21వచనము — భయంకరమైన మేకపోతు — గ్రీకు రాజ్యము

తన కన్నులు మధ్యనున్న పెద్దకొమ్ము — మొదటి రాజు

22 వచనము — విరిగిన కొమ్మునకు బదులుగా నాలుగు కొమ్ములు — నలుగురు రాజులు ఆ జనములో నుండి పుట్టుదురు గాని వారు అతనికున్న బలముగల వారుగా ఉండరు.

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా? రెండు

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

మరలా ఒకరు కలల యొక్క భావమును వివరించుటకు వచ్చెదరు."అర్ధము చెప్పువాడు దేవుడే" అని దానియేలు చెప్పెను.భవిష్యత్తులోని అనేక సంవత్సరములను కలలు సూచించును.మాటలు మరియు చిహ్నములు కలలో అనుగ్రహించబడును.

---

## 28. దానియేలునకు కలిగిన భయంకరమైన దర్శనము

(దానియేలు 10 :1-12:13)

23 వచనము ఈ దర్శనము ఏలా మొదలుపెట్టబడెను?
మూడు వారముల దుఃఖ ఉపవాసము.

4 వచనము ఈ దర్శనము చోటుచేసుకున్న శారీరక స్థితి ఎట్టిది?
హిద్దెకెలను గొప్ప నదీ తీరమున

5 వచనము దానియేలు ఏమి చేసెను?
కన్నులెత్తి చూచెను

7 వచనము వారందరు ఈ దర్శనమును చూచిరా? లేదు

దీనికి వారి సమాధానము మేమి భయభ్రంతుడాయెను

ఇతరులు ఈ దర్శనమును చూడలేదుకాని దానియేలు మాత్రమే చూచెనని మీరెలా అనుకొనుచున్నారు? దానియేలు సిద్ధపాటు కలిగి(ఉపవాసముతో) చూచుచుండెను.

8,9వచనము శారీరకముగా దానియేలు ఏలా ప్రవర్తించెను?
బల మేమియు లేకపోయెను.బలము తన యందు నిలువలేదు.

10,11 ఏమి జరుగుచున్నది? అప్పుడొకడు చేతితో దానియేలును ముట్టి ఇట్లు పలికెను.

12,13 వచనము దీనిలేని కధ ఏమిటి?
ఒక దూత సందేశముతో వెంటనే వచ్చెను.మరియు ఒక దుష్టమైన రాజు 21 రోజులు వెలివేయబడెను.పారశీక రాజు మికాయేలు అను దూతలో సహాయము చేయబడెను.

14 వచనము ఈ దర్శనము ఏ సమయమునకు చెందినది?
భవిష్యత్తు

18 వచనము ఏమి జరుగుచున్నది?
దర్శనములో దానియేలు ముట్టుట ద్వారా బలపర్చబడెను.

ఈ దర్శనము 11 మరియు 12 అధ్యాయములు ఏలా చూపించుచున్నవి.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

సరైన సిద్ధపాటుతో పవిత్రతలో,ఉపవాసముతో ఒకడు ఉండవలెను.దర్శనములను అనుభవ పూర్వకముగా తెలుసుకొనుట ద్వారా ఒకడు తన శరీరక బలమును లేక బలహీనతలను అనుభవించవచ్చును.

---

## 29. పాత నిబంధన యందలి చరిత్రను దేవుడు సమీక్షించిన రీతి (హూషేయ 12: 9,10)

10 వచనము

దేవుడు చరత్రను సమీక్షించిన పద్ధతిని గమనించుము.

"ప్రవక్తలతో నేను మాటలాడియున్నాను,విస్తరమైన దర్శనములను నేనిచ్చియున్నాను."

అంతరార్ధములు : తన ప్రజలతో దర్శనముల ద్వారా దేవుడు సత్యమును పలికెను.

---

## 30. ఆత్మ చేసిన వాగ్ధానము (యోవేలు 2:28,29)

28 వచనము

దేవుని వాగ్ధానమును వ్రాయుము

"తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును.మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు.మీ ముసలివారు కలలు కందురు, మీ యౌవ్వనులు దర్శనము చూతురు.

---

## 31. ఓబద్యాకు కలిగిన దర్శనము (ఓబద్యా 1)

1వచనము ఈ వచనములో చూపించబడిన కల మరియు ప్రవచనము మధ్యనున్న సంబంధము ఏమిటి? దర్శనము ద్వారా ప్రవచనము వచ్చును.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దర్శనము ద్వారా ప్రవచనము వచ్చుట అనునది ప్రాముఖ్యమైన సూత్రము.

## 32. నహూముకు కలిగిన దర్శనము (నహూము 1:1,2)

1,2 వచనము ఈ వచనములో చూపించబడిన కల మరియు ప్రవచనము మధ్యనున్న సంబంధము ఏమిటి? దర్శనము ద్వారా ప్రవచనము వచ్చును.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దర్శనము ద్వారా ప్రవచనము వచ్చుట అనునది ప్రాముఖ్యమైన సూత్రము.

## 33.హబక్కూకు నకు కలిగిన దర్శనము (హబక్కూకు 2)

1,2 వచనము దేవుని నుండి ప్రవచమును పొందుటకు హబక్కూకు ఏమి చేసెనో వ్రాయుము?
కావలి స్థలము మీద దర్శనము కొరకు కనిపెట్టు కొనియుండును.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్థానములు ఉన్నవా?

దేవుని ప్రవచనమును స్వీకరించుకు ఆశించు వారు దేవుని కొరకు నమ్మదైన స్థలములో దర్శనము కొరకు కనిపెట్టుకొని ఉండవలెను.

## 34.మోసముతో కలల భావము చెప్పబడిన దర్శనము (జెకర్యా 13: 4)

2 వచనము — ఇక్కడున్న సమస్య ఏమిటి?
మోసముతో కలలకు భావము చెప్పిరి,మాయ గల భావములు చెప్పి ఓదార్చిరి.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్థానములు ఉన్నవా?

దేవుని నామమును గూర్చి అబద్ధములాడు వారిపై దేవుని కోపగ్ని మండును.

## 35. దర్శించబోవు దర్శనమును గూర్చి ప్రవచించుట( జెకర్యా 13:4 )

2 వచనము — దర్శనము మరియు ప్రవచము మధ్యనున్న సంబంధమును వివరించు లేఖనమునందలి వాక్యమును వ్రాయుము
"తాను పలికిన ప్రవచనములను బట్టి దర్శనములు కలిగెను."

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్థానములు ఉన్నవా?

ప్రవచనములు దర్శనముల వలన అనుగ్రహించబడునని స్పష్టతగా చెప్పుచున్న మరొక లేఖనభాగమిది.

## 36. యోసేపు కల ( మత్తయి 1:20-25)

ఈ కల రాకముందు యోసేపు తన జీవితములోని ఒక సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించుచున్నాడని గమనించుము.

20 వచనము — తనకు కలలో ఎవరు కనిపించెను ?
ప్రభువు దూత

20-23 వచనము — ఇక్కడ దేవదూత ఏమి చేయుచుండెను ?
సందేశమును తెలియపర్చెను.

ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించ బడినదా లేక రెండునా ? రెండు

24 వచనము — ఈ కలకు యోసేపు యొక్క సమాధానమేమిటి ?
ఆయన లేచి ప్రభువు దూత చెప్పినట్లు చేసెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

మన జీవిత సమస్యలను పరిష్కరించుటకు ప్రభువు దూత మనతో స్వప్న మందు మాటలాడును.మనము దాని ప్రకారము పనిచేయవలెను.

## 37. యోసేపుకు వచ్చిన రెండవ కల (మత్తయి 21:3-15 )

13 వచనము — తన కలలో యోసేపుకు ఏమి జరిగెను ?
ప్రభువు దూత స్వప్న మందు అతనికి కనబడి తనతో మాటలాడెను.

14 వచనము — దీనికి యోసేపు సమాధానమేమిటి ? రెండు
యోసేపు యొక్క సమాధానమేమిటి ? విధేయత

15 వచనము — ఈ కలకు విధేయత చూపినందుకు ప్రవచనము నెరవేరబడెనని గమనించుము.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

కలలో ప్రభువు దూత మనకు కనబడి ఉపదేశమాయెను.మరియు దానిని ఆలకించి దాని ప్రకారము చేసినచో మనము విడుదల పొందెదము(మత్తయి 21:2)

## 38. యోసేపుకు వచ్చిన మూడవ మరియు నాలుగవ కల (మత్తయి 2:19-23)

ఈ కలలో యోసేపుకు ఎవరు కనిపించారు ? ప్రభువు దూత

ఈ కలకు సమాధానమేమిటి ? ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా ? మాటల ద్వారా

ప్రవచనము నెరవేరబడుట గమనించుము ? యోసేబు తన కల ప్రకారము పనిచేసెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

నీ కలలో దూత మాటలాడినప్పుడు నీవామాటలను అనుసరించినచో దేవుని నడిపింపును నీవు పొందెదవు.

## 39 .రూపాంతరపు కొండపైన దర్శనము ( మత్తయి 17:1-9 )

1 వచనము ఇది ఏ ప్రాంతములో జరిగెను ? ఎత్తైన కొండ

2 వచనము శిష్యులు ఏమి చూచిరి?
యేసు వారి యెదుట రూపాంతరము పొందెను.

3 వచనము వారు ఇంకా అక్కడ ఏమి చూచిరి?
మోషె మరియు ఏలియా యేసుతో మాటలాడుచుండిరి.

5 వచనము ఇంకా ఇక్కడ ఏమి జరిగెను?
ప్రకాశమానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను మరియు మెఘములో నుండు దేవుని స్వరము వినబడెను.

6 వచనము శిష్యుల సమాధానమును గమనించుము
బోర్లపడి మిక్కిలి భయపడిరి.

7 వచనము యేసు సమాధానమును గమనించుము
యేసు వారి యొద్దకు వచ్చి వారిని ముట్టెను.

8 వచనము శిష్యులు ఏమి చూచిరి?
యేసు తప్ప మరి ఎవరును వారికిసకనబడలేదు.

9 వచనము యేసు ఈ అనుభవమును ఎలా పిలిచెను?
ఒక దర్శనము

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

"*The Church's One Foundation* " అను *Wesley* యొక్క పాటలో నాలుగవ వచనము చెప్పినట్లు మనము దేవుని పరిశుద్ధులతో సహవాసము చేయవలెను.

## 40 అంత్యదినములను గూర్చిన ప్రవచనమేమిటి (అపొ॥కా 2:17)

17 వచనము అంత్యదినములలో ఏమి కుమ్మరించబడును
దేవుని ఆత్మ

దీనికి సహవాసముగా ఏమి అనుగ్రహించబడును?
ప్రవచనము,కలలు మరియు దర్శనములు

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

పాతనిబంధనలో దేవుడు కలలు మరియు దర్శనముల ద్వారా మాటలాడునని చెప్పెను మరియు ఆయన ఈలాగు చేసెను.కావున 400 సంవత్సరముల నిశబ్ధము తరువాత ఆయన కలలు మరియు దర్శనముల ద్వారా మాటలాడునని చెప్పెను.నూతన ఈ ప్రవచనము యొక్క నెరవేర్పును వ్రాసిఉంచెను.

---

## 41. దమస్కు మార్గములో పౌలుకు అనుగ్రహించబడిన దర్శనము (అపొ.కా 9:1-9)

| | |
|---|---|
| 3 వచనము | ఏమి జరిగెను? ఆగస్మాత్తుగా ఆకాశము నుండి ఒక వెలుగు అతని చుట్టు ప్రకాశించెను. |
| 4 వచనము | ఏమి జరిగెను? అకస్మాత్తుగా ఆకాశము నుండి ఒక వెలుగు అతని చుట్టు ప్రకాశించెను. |
| 22:9 వచనము | తన చుట్టూ ఉన్నవారు ఆ స్వరమును అర్ధము చేసికొనిరా? లేదు |
| 5 వచనము | ఏమి జరిగెను?తాను విన్న స్వరముతో పౌలు మాటలాడెను. |
| 20 :19 వచనము | ఈ అనుభవమునంతా పౌలు ఏమని వివరించుచున్నాడు? |

పరలోక దర్శనము

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దేవుడు దర్శనము దర్శన యొక్క అనుభవముల ద్వారా మనలను ఎదుర్కొనును.మనలను గమనించువారికి ఏమియు అర్థము కాకుండ ఉండవచ్చు.

## 42. అననియాకు కలిగిన దర్శనము (అపొ.కా 9:10-19 )

10 వచనము  దర్శనములో అననియాకు ఎవరు కనబడిరి?
ప్రభువు

10 వచనము  ఏమి జరిగెను?
వారు సంభాషించుచున్నారు.

12 వచనము  దేవుడు ఏమి చెప్పుచున్నాడు?
ఆయన(దేవుడు) సౌలుకు ఒక దర్శనము అనుగ్రహించెనని మరియు దానికి ఈ దర్శనముతోను సంబంధము కలదు.

17 వచనము  ఏమి జరిగెను?
అననీయా దర్శనము ప్రకారము పని చేసెను.

18 వచనము  దీని పర్యావసానమేమిటి?
స్వస్థత మరియు రక్షణను గూర్చి ఒక అద్భుత క్రియ.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దేవుడు ఒక దానితో ఒకటి సంబంధము గల కలలను ఇద్దరు వ్యక్తులకు అనుగ్రహించును.ఒకడు దేవునితో దర్శనము ద్వారా మాటలాడును.ఈ దర్శనముల మూలముగా పనిచేయవలెను.

## 43. కొర్నేలీ మరియు పేతురు కలిగిన దర్శనములు(అపో.కా 10 :1-48)

1,2 వచనము కొర్నెలి ఎలా చిత్రీకరించబడెను ?
శతాధిపతి - దేవుని యందు భయభక్తులు గలవాడైయుండి,ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు.

3వ వచనము తనకు ఏమి జరిగెను ?
మూడు గంటల వేళ దేవుని దూత అతని యొద్దకు వచ్చెను.

4-6 వచనము కొర్నెలి ఏమి చేసెను ?
అతడు దూత వైపు తేరి చూచి భయపడి ఆయనతో మాటలాడెను.

7,8 వచనముము ఏమి జరిగెను ?
కొర్నేలి తన కలలో చెప్పిన దాని ప్రకారము పని చేసెను.

9,17-23 వచనము ఈ దర్శనము జరిగిన సమయమును గమనించుము
మరునాడు పంద్రెండు గంటలకు - కొర్నేలి పంపిన మనుష్యులు వచ్చిరి.

10-16 వచనము పేతురుకు ఏమి జరిగెను ?
పేతురు ఒక దర్శనమును చూచి దానియందు సర్వమని దేవుని సర్వమని చెప్పెను.

*11-16* వచనము ఇక్కడ ఉపయోగించబడిన భాష , పదముల అనువాదమా లేక చిత్రముల ద్వారా సూచించబడినదా లేక రెండునా ? చిహ్నముగా

21వచనము పేతురు సమాధానమేమిటి ?
తన దర్శనము ప్రకారము పని చేసెను.

44-48 వచనము దీని పర్యవసానమేమిటి?
అన్యజనుల యెదుట పరిశుద్ధాత్మ క్రుమ్మరింపబడెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా?

దర్శనము నుండి పరిచర్యలో నడిపించబడెను.దేవుడు కలలు మరియు దర్శనముల ద్వారా మాటలాడును.మన కలపై మన దృష్టిని కేంద్రికరించి ఉంచవలెను.

---

## 44.మాసదోనియాలో కలిగిన దర్శనము(అపొ.కా 16 :6-11)

6-8 వచనము ఈ దర్శనము ముందు ఏమి జరిగెను?
పౌలు ముందుకు వెళ్ళుచుండగా పరిశుద్ధాత్మ వారికి ఆటంక పరచుచుండెను.

9 వచనము ఏమి జరుగుచున్నది?
"మాసిదోనియలోనికి రమ్మని" ఒక వ్యక్తి రాత్రి వేళ పౌలునకు దర్శనము కలిగెను.

10 వచనము వారు ఏమని నిర్ధారించిరి?
మాసిదోనియలో సువార్త ప్రకటించుటకు దేవుడు వారిని పిలిచెనా.

11 వచనము పౌలు సమాధానమేమిటి?
వెంటనే ప్రయాణము మొదలు పెట్టి ఆ కల ప్రకార**ము** పని చేసెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన

సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

దేవుడు రాత్రి వేళ దర్శనముల ద్వారా మాటాలాడెనుయమనము వాటికి విని వాటి ప్రకారము పని చేసెను.

## 45.కొరింథీలో ఉన్నప్పుడు పౌలుకు కలిగిన దర్శనము (అపొ.కా 18:1-11)

1-8 వచనము

ఈ దర్శనమునకు ముందు ఏమి జరిగెను ?

పౌలు ఒక కొత్త పట్టణములో ఉండెను ఒక పెద్ద పట్టణము మరియు యూదులు వారిని వ్యతిరేకించెను.

9వచనము

ఏమి జరిగెను ?

దేవుడు పౌలుతో రాత్రి వేళ మాటలాడెను.

10 వచనము

ఈ దర్శనములోని ముఖ్యమైన భాగమేమిటి ?

ప్రోత్సహించుట - భయపడ వద్దని , విశ్వాసములో మాటలాడమని దేవుని కాపుదల ఉన్నదని చెప్పెను.

*11* వచనము

పౌలు సమాధానమును గమనించుముః

వారికి దేవుని వాక్యమును బోధించుచు అతడు 1సంవత్సరము మరియు ఆరు నెలలు గడిపెను.

మీరు వ్రాసిన జవాబు ప్రకారము మీరు కలలు మరియు దర్శనములను గురించి ఏ విధమైన సత్యములను కనుగొన్నారు ?మరేమైనా అంతర్ధానములు ఉన్నవా ?

రాత్రి వేళ కలలలో దేవుడు ప్రోత్సహమును ప్రసాదించును.

## 46.యోహానుకు కలిగిన దర్శనము ( ప్రకటన గ్రంధము)

22 అధ్యాయములన్నియు దర్శనము ద్వారా అనుగ్రహించెను.పైన చెప్పబడిన రీతిగానే మీరు మీ కోరిక చొప్పున ఈ గ్రంథ పఠనము చేయుటకు మిమ్మును ప్రోత్సహించుచున్నాను.

## 47.మరి ఎక్కువ పరిశోధన కొరకు

ప్రవక్తల ద్వారా కలలు మరియు దర్శనములను గూర్చి కొంచెము వివరణ మాత్రమే ఇయ్యబడినందున ఈ అంశముపై మీరు ఇతర పుస్తకములు చదువగలరు.

మరియు క్రింద ఇయ్యబడిన పదములను జాగ్రత్తగా చదువగలరు.

| | | |
|---|---|---|
| దర్శనము | చూచుట | గ్రహించుట |
| పారివశ్యము | ప్రకటన | తన్మయత్వము |
| చెందుట | | |
| ఆత్మలో | | |

తరాల పాపాలను, శాపాలను తొలగించుకొనడం
భక్తిహీనతగల ఆత్మ బంధాలను త్రెంచుకొనడం
ప్రతికూలభావాలను మార్చుకొనడం
అంతరంగ ప్రమాణాలను గద్దించడం
పరలోకపు చిత్రాలను/దర్శనాలను పొందడం
దయ్యాలను వెళ్ళగొట్టడం క్రీస్తుయేసునందలి జీవమునిచ్చు ఆత్మ

ఈ ప్రార్థనలన్నింటిని ఉపయోగించి హృదయ స్వస్థతను జరిగించగలవు. నీ సమస్యలను కార్య నిర్వహణ పత్రం (Contributing Strands Worksheet) ద్వారాను, ఒక ఆత్మీయ సలహాదారుని నడిపింపులో సరిచేసుకొనగలవు.

హృదయమును స్వస్థపరచు ప్రార్థనలు అను తమ పుస్తకములో మార్కు మరియు పాట్టి విర్క్లర్ అంతరంగ స్వస్థత, విమోచనలను గూర్చిన ఆచరణీమైన బోధన సామగ్రిని అందించారు. ఈ పుస్తకము నిజముగా అమూల్యమైనది... దీనిని ఉపయోగించుట వలన గొప్ప స్వస్థత నూతన మార్పులు కలుగుతాయి. జాన్ సాండ్ఫోర్డ్, ఇలైజా హౌస్ యొక్క సహ వ్యవస్థాపకుడు

అద్భుతమైన ఈ పస్తకముద్వారా పాష్టర్లు, ప్రజలు నూతన పరిపూర్ణతను సంతరించుకొని, సత్యము యొక్క రెండు రూపాలైన శిష్యరికము, స్వస్థత అనువాటిని గ్రహిస్తారు. .. పీటర్ హొరోబిన్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆఫ్ ఎల్లెల్ మినిస్ట్రీస్, ఎల్లెల్ గ్రేంజ్, ఇంగ్లాండు.

క్రీస్తు శరీరానికి విస్తృతంగా ఉపయోగపడడానికి అవసరమైన ప్రత్యక్షత, అవగాహనను అందించే ఈ పరిచర్యనుబట్టి మేమెంతో ఆనందిస్తున్నాము. విర్క్లర్స్ ఈ ప్రత్యక్షతలను ఆచరణీయమైన, సులభమైన రీతులలో దీనిని అందించారు. ఆసక్తిగలవారు దీని ద్వారా స్వస్థతను, స్వాతంత్ర్యాన్ని ప్రభువునుండి పొందగలరు. చెస్టర్ మరియు బెట్సీ కిల్స్ట్ర ప్రొక్లైమింగ్ హిజ్ వర్డ్ మినిస్ట్రీస్ యొక్క వ్యవస్థాపకలు, పర్యవేక్షకులు.



"Speaking To the Purposes of God For This Generation and for The Generations To Come"

P.O. Box 310
Shippensburg PA 17257